

చింతకాయలు

చూరెక్కిన చింతకాయ!

- గణపయ్యకు నైవేద్యం పెట్టేదెట్లా?
- కిలో చింతకాయ రూ.180
- ఆకాశాన్నంటుతున్న చింతపండు ధర


5 లో

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

మెదక్

20

గురువారం 24 ఆగస్టు 2017





తూప్రాన్ మండలం మల్కాపూర్‌లో నిర్మాణంలో ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టు టన్నెల్

కరువును తరిమేస్తూ..

రైతు మురిసేటట్టు


ఎండిన మెతుకుసీమకు మళ్లీ పూర్వవైభవం రానుంది. కాళేశ్వరం ప్రాజెక్టుతో జిల్లాకు జలకళ రానుంది. ప్రాజెక్టు నిర్మాణాన్ని శరవేగంగా పూర్తిచేసేందుకు సర్కారు శాయశక్తులా ప్రయత్నిస్తోంది. ఇది పూర్తయితే జిల్లాలో రెండు లక్షలకు పైగా ఎకరాలకు సాగునీరందనుంది. ప్రాజెక్టుకు సంబంధించి కాల్వల నిర్మాణంపై ఇవాళ కలెక్టర్ సమక్షంలో మెదక్‌లో ప్రజాభిప్రాయ సేకరణ జరగనుంది.

- కాళేశ్వరం ద్వారా మెతుకుసీమకు గోదావరి జలాలు
- జిల్లాలో 2.11 లక్షల ఎకరాలకు అందనున్న సాగునీరు
- 55 కి.మీ. మేర ప్రధాన కాలువ నిర్మాణం
- 8 కి.మీ. టన్నెల్, 47 కి.మీ. గ్రావిటీ
- కాల్వల నిర్మాణంపై నేడు మెదక్‌లో ప్రజాభిప్రాయ సేకరణ
- ఏర్పాట్లు చేసిన అధికారులు
- సమీక్షించిన కలెక్టర్ భారతిహోళికేరి

5



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ భారతిహోళికేరి, పాల్గొన్న ఎస్పీ చందనాదీప్తి



హైవే బైపాస్‌లోని గోశాలకు తరలించిన దుడ్డెలు

అక్రమంగా పశువుల రవాణా

- అల్లాపూర్ శివారు వద్ద తనిఖీ
- వాహనాల్లో కుక్కి తరలిస్తున్న 32 దుడ్డెలు, బర్రెలు గోశాలకు తరలింపు

3 లో

పండుగలు ప్రశాంతంగా

జరుపుకోవాలి


- శాంతియుతంగా జరిగేందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలి
- 24 గంటలపాటు మద్యం దుకాణాలను మూసివేయించాలి
- కలెక్టర్ భారతిహోళికేరి

4

అధికారులా? అజ్ఞానులా?

- బుడగ జంగాలను బెగ్గర్స్‌గా పేర్కొంటూ శిలాఫలకమా?
- అవమానించారంటున్న కాలనీ వాసులు
- అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

20 లో



కాలనీలో ఏర్పాటు చేసిన శిలాఫలకంపై బెగ్గర్స్ పదం (సర్కిల్‌లో)

సోలార్ ప్లాంట్ల అక్రమాలపై చర్యలేవీ?

- ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్నా ఎందుకు పట్టించుకుంటలేరు?
- ఆర్డీవోను నిలదీసిన సభ్యులు
- సమావేశంలో 'ఆంధ్రజ్యోతి' కథనాల ప్రస్తావన
- వాడివేడిగా టేక్మాల్ మండల పరిషత్ సమావేశం

7 లో



ఆర్డీవోను ప్రశ్నిస్తున్న టేక్మాల్ మండల పరిషత్ సభ్యులు

మద్యాన్ని ఎంఆర్‌పీ కంటే ఎక్కువకు

విక్రయిస్తే కేసులే



• చంద్రయ్య, సంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్

ఇంటర్వ్యూ

సంగారెడ్డి అర్బన్ : జిల్లాలోని వైన్ షాపుల్లో ఎంఆర్‌పీ కంటే ఎక్కువ రేటుకు మద్యం విక్రయిస్తే దుకాణ యాజమానులపై కేసులు నమోదు చేస్తామని సంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ.చంద్రయ్య హెచ్చరించారు. పలు విషయాలపై ఆయన ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు.

జిల్లాలో ఎన్ని వైన్‌షాపులున్నాయి? అధిక ధరలకు మద్యం విక్రయించిన దుకాణాలపై ఎన్ని కేసులు నమోదు చేశారు?

జిల్లాలో 83 వైన్ షాపులున్నాయి. ఇటీవల పటాన్‌చెరు, నారాయణఖేడ్ ప్రాంతంలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్లు మా దృష్టికి వచ్చిన నేపథ్యంలో నాలుగు కేసులు నమోదు చేశాం.

జిల్లా పరిధిలో ఎన్ని కల్లు దుకాణాలున్నాయి? వాటిలో ఎన్నింటికి అనుమతులున్నాయి?

జిల్లా పరిధిలో 209 సొసైటీలున్నాయి. వాటిలో 324 కల్లు దుకాణాలున్నాయి. వీట్నన్నంటికీ అనుమతులున్నాయి.

జిల్లాలో గుడుంబా, సారా కదలికలు ఏమైనా ఉన్నాయా? నిర్మూలనకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

దాదాపు జిల్లాలో వందశాతం పూర్తిగా నిర్మూలించాం. ఇందుకోసం ప్రజల్లో అవగాహన సదస్సులు, ముమ్మర దాడులు నిర్వహిస్తున్నాం.

గ్రామాల్లో బెల్టు షాపులు జోరుగా సాగుతున్నాయని ఆరోపణలున్నాయి? వీటి నిర్మూలనకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఇటీవల జిల్లాలోని ఆయా గ్రామాల్లో బెల్టు షాపులున్న సమాచారం మేరకు దాడులు చేసి 12 కేసులు నమోదు చేశాం. ఫిర్యాదులు ఏమైనా వస్తే కఠిన చర్యలతోపాటు బైండోవర్ చేస్తాం.

జోనల్ వ్యవస్థ రద్దుతో నష్టం



• సత్యనారాయణ, తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అధ్యక్షుడు

సంగారెడ్డి అర్బన్ : జోనల్ వ్యవస్థ రద్దు చేయడం వల్ల వైద్య ఉద్యోగుల తీవ్ర నష్టం ఏర్పడుతుంది. వైద్య ఆరోగ్య శాఖలో జోనల్ క్యాడర్ అయిన హెచ్‌ఈవో, స్టాఫ్‌నర్సు, సీనియర్ అసిస్టెంట్, హెచ్‌ఈ, ఆప్తమాలిక్ అసిస్టెంట్, ఏపీఎంవో, హెచ్‌ఎస్(ఎం)(ఎఫ్) పీహెచ్‌ఎస్ అధికారులకు నష్టం వాటిల్లే పరిస్థితి ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో మూడంచెల ఉద్యోగ వ్యవస్థ అయిన రాష్ట్ర, జోనల్, జిల్లా విచ్ఛిన్నమైంది. పరిపాలన సౌలభ్యం కోసం 10 జిల్లాలను 31 జిల్లాలు చేసిన మాదిరిగానే జోన్‌లను 6 నుంచి 8 దాకా ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. పరిపాలన సౌలభ్యం కోసం పంచాయతీరాజ్‌లో కొనసాగుతున్న మూడంచెల వ్యవస్థ అయిన జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీల మాదిరిగానే మూడంచెల వ్యవస్థ కొనసాగించాలి.

ఉద్యోగపర్వం

భక్తుల కొంగుబంగారం దుర్గమ్మ

• సంగారెడ్డిలోని నలందానగర్‌లోని ఆలయం ప్రత్యేకత



సంగారెడ్డి అర్బన్ : సంగారెడ్డి పట్టణంలోని నలందానగర్‌లో ప్రసిద్ధిగాంచిన దుర్గమ్మ మాత భక్తుల కొంగు బంగారమై విరాజిల్లుతోంది. కొనేళ్ల నుంచి అమ్మవారికి నిత్యం పూజలు కొనసాగుతున్నాయి. ఇక్కడ ఆషాఢ మాసంలో బోనాల ఉత్సవాలు వైభవంగా సాగుతాయి. అలాగే బోనాల ఊరేగింపుతో పాటు పోతురాజుల విన్యాసాలు అంగరంగవైభవంగా సాగుతాయి. అమ్మవారిని దర్శించుకుంటే అంతా శుభమే కలుగుతుందని భక్తుల నమ్మకం. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటే ఆయురారోగ్యాలు లభిస్తాయని భక్తుల నమ్మకం. సంగారెడ్డి పట్టణంతో పాటు జిల్లాలోని ఆయా ప్రాంతాల నుంచి భక్తులు ఇక్కడి తరలివస్తుంటారు.

భక్తి

భూమి కొంటున్నారా.. ఈ విషయాలు తెలుసుకోండి

జీవితం మొత్తం సంపాదించిన సొమ్ముతో కొందరు ఎంతో కొంత వ్యవసాయ భూమి కొనుగోలు చేయాలనుకుంటారు. అయితే భూమిని కొనుగోలు చేసే ముందు ఈ దిగువ రెవెన్యూ రికార్డుల్లో నమోదైన వివరాలు పరిశీలించి వివాద రహితమని నిర్ధారించుకున్నాక భూమిని కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు నిపుణులు.

- సదాశివపేట

తెలుసుకుందాం



రికార్డు పేరు

1. సేత్వార్

స్టెప్-1

1. సేత్వార్‌లో భూమి వివరాలు, ఖాతాదారునిగా, పట్టాదారు కాలంలో ఎవరైనా రైతు పేరు నమోదైన్నట్లయితే ఈ భూమిని పట్టాభూమిగా పరిగణించవచ్చు.
2. సర్వే నంబరుకు ఎదురుగా భూమి వివరాల్లో గైరాన్ లేదా అనుభవదారుని కాలంలో ప్రభుత్వం, పరంపోగు, బంచెరాయి అని నమోదై ఉంటే సర్వే నంబరు భూమిని ప్రభుత్వ భూమిగా పరిగణించాలి.

2. ఖాస్రాపహాణీ
1954-1955

స్టెప్-2

1. ఒక వేళ సర్వే నంబరు పట్టా భూమిగా ఖాస్రాపహాణీలో నమోదైతే 3వ స్టెప్‌నకు వెళ్లాలి.
2. ఒక వేళ సర్వే నంబరు ఈనాం భూమిగా నమోదైతే విక్రయదారుని వద్ద ఆర్డీఓ జారీ చేసిన (ఓఆర్‌సీ) భూస్వాదీన హక్కు సర్టిఫికెట్ ఉండాలి.
3. ఒక వేళ సర్వే నంబరులోని ఈనాం భూమిని మత సంస్థలకు, ఆలయాలకు ఇచ్చినట్లయితే ఆ భూమిని కొనుగోలు చేయరాదు.

3. రక్షిత కౌలుదారు రిజిష్టర్ 1951-52

స్టెప్-3

1. రక్షిత కౌలుదారు రిజిష్టరుకు రక్షిత కౌలుదారుగా ఎవరి పేరు నమోదు లేకుంటే తదుపరి విచారణకు వెళ్లాలి.
2. ఈ రిజిష్టరుకు రక్షిత కౌలుదారుగా ఎవరైనా నమోదై ఉంటే నమోదైన భూమి నుంచి పట్టాదారు 60 శాతం భూమికి, రక్షిత కౌలుదారు 40 శాతం భూమిని పొందుటకు హక్కును కలిగి ఉంటాడు. అందువల్ల పట్టాదారుని వద్ద కొనుగోలు చేసినట్లయితే పట్టాదారుని హక్కైన 60 శాతం వాటాకు లోబడి ఉన్న భూమిని మాత్రమే కొనుగోలు చేయాలి.
3. రక్షిత కౌలుదారుని వాటా అయిన 40 శాతం భూమిని అమ్మినట్లయితే అలాంటి భూమిని కొనుగోలు చేయొచ్చు.

4. సీలింగ్ రిజిష్టర్

స్టెప్ - 4

1. ఒక వేళ సర్వే నంబరు సీలింగ్ రిజిష్టర్‌లో నమోదు కాకపోతే భూమి కొనుగోలు చేయొచ్చు.
2. ఒక వేళ సర్వే నంబరు సీలింగ్ రిజిష్టర్‌లో నమోదై ఉంటే అట్టి భూమిని కొనుగోలు చేయరాదు.

5. ఆర్‌ఓఆర్ 1979-19801989-90

స్టెప్-5

1. ఆర్‌ఓఆర్ పహాణీలో విస్తీర్ణం, ఖాస్రాపహాణీ విస్తీర్ణం ఒకటిగా ఉన్నది లేనిది చూడాలి. ఒకటిగా ఉంటే భూహక్కు బదలాయింపు చట్ట సమ్మతం మేరకు జరిగినట్టయితే అలాంటి భూమిని కొనుగోలు చేయొచ్చు.
2. ఒక వేళ పట్టాదారుడి పేరు పట్టాదారు, అనుభదారుడి గడిలలో వేరుగా ఉంటే అలాంటి భూమిని కొనుగోలు చేయరాదు.

6. గత 12 సంవత్సరాల పహాణీలు

స్టెప్-6

1. విక్రయదారుని పేరు పట్టాదారునిగా, అనుభదారునిగా నమోదై ఉంటే ఆ భూమిని కొనుగోలు చేయొచ్చు.
2. విక్రయదారుని పేరు రెవెన్యూ రికార్డుకు నమోదు లేనిచో పహాణీలలో క్రయవిక్రయాలు నమోదు హక్కులు సంక్రమించిన విధానాన్ని పరిశీలించి చట్టపరంగా హక్కులు బదిలీ కానట్లయితే అలాంటి భూమిని కొనుగోలు చేయరాదు.

7. ప్రస్తుత సంవత్సర పహాణీ

స్టెప్-7

1. విక్రయదారు పేరు పట్టాదారునిగా, అనుభవదారునిగా నమోదైతే అలాంటి భూమిని కొనుగోలు చేయొచ్చు.
2. విక్రయదారుని పేరు అనుభవదారుని పేరు నమోదులో వ్యత్యాసం ఉంటే అలాంటి భూమిని కొనుగోలు చేయరాదు.

8. 22 - ఎ- రిజిష్టరు

స్టెప్-8

1. స్టాంప్స్, రిజిస్ట్రేషన్ చట్టం 1908లో సెక్షన్ 22-ఎ ప్రకారం క్రయవిక్రయాల నిషేధిత రిజిష్టరుకు నమోదు కాని భూముల్ని కొనుగోలు చేయొచ్చు.
2. పై చట్టం ప్రకారం అన్ని రకాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ భూములపై క్రయవిక్రయాలను నిషేధించారు. ఉదాహరణకు ప్రభుత్వ అసైన్డ్ భూములు, సీలింగ్, దేవాదాయ, వక్ఫ్, భూసేకరణ ప్రజా ప్రయోజనార్థం క్రింద ఉపయోగిస్తున్న భూములను కొనుగోలు చేయడాన్ని నిషేధించారు. అలాంటి జాబితాలోని భూములను కొనుగోలు చేయరాదు.

9. ఎంకంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ)

స్టెప్-9

1. సర్వే నంబరులోని భూమి ఒకరి నుంచి మరొకరికి ఏ విధంగా బదలాయించినారో, భూమి కొనుగోలు చేసిన వారికి సంక్రమించిన భూమి సరైనదిగా దిగా రుజువైతే అలాంటి సర్వే నంబరు భూమిని కొనుగోలు చేయొచ్చు.
2. సర్వే నంబర్ భూమి అమ్మకం చట్ట పరిధిలో నిర్వహించనట్లయితే, వాస్తవ పట్టాదారు నుంచి భూమి కొనుగోలు చేయనట్లయితే అలాంటి సర్వే నంబరు భూమి హక్కులు ఒకరి నుంచి మరొకరికి బదలాయించకూడదు. దీనిని చట్టం సమ్మతించదు. ఇలాంటి భూమిని కొనుగోలు చేయరాదు.



గురుకుల పాఠశాలలో వంటలను పరిశీలిస్తున్న మల్లయ్య

మెనూ అమలు

ఇంత అధ్వానమా..!

ప్రిన్సిపాల్‌పై గురుకుల పాఠశాలల కార్యదర్శి మల్లయ్య ఆగ్రహం

హవేళిఘణాపూర్/మెదక్ రూరల్: మండల కేంద్రమైన హవేళిఘణాపూర్ గురుకుల పాఠశాలలో మెనూ అమలు తీరుపై గురుకుల పాఠశాలల కార్యదర్శి మల్లయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన జిల్లా సంక్షేమశాఖ అధికారి సుధాకర్‌తో కలిసి మహాత్మా జ్యోతిరావుపూలే గురుకులాన్ని తనిఖీ చేశారు. విద్యార్థుల మెనూపై ఆరా తీశారు. ప్రతి రోజూ 16 లీటర్ల పాలు తీసుకోవాల్సి ఉండగా కేవలం 6నుంచి 8లీటర్ల మాత్రమే తీసుకుంటున్నట్లు గుర్తించారు. మెనూ కూడా సక్రమంగా అమలు చేయడం లేదని తెలుసుకున్నారు. అనంతరం మల్లయ్య మాట్లాడుతూ ప్రిన్సిపాల్ లక్ష్మణమూర్తి విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులపై శ్రద్ధ చూపడం లేదన్నారు. ఆయన తీరును రాష్ట్ర శాఖకు నివేదిక ఇవ్వనున్నట్లు బీసీ సంక్షేమ శాఖ అధికారి తెలిపారు.

ప్రభుత్వ భూములను పరిశీలించిన ఆర్డీవో



నార్సింగిలో భూములను పరిశీలిస్తున్న ఆర్డీవో మధు

నార్సింగి (చేగుంట): మండల కేంద్రమైన నార్సింగిలో ప్రభుత్వ భూములను బుధవారం తూప్రాన్ ఆర్డీవో మధు పరిశీలించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనుక భాగంలో గల భూమి తహసీల్దార్ కృష్ణవేణితో కలిసి పరిశీలించారు. మండలంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. రాబోయే రోజుల్లో తహసీల్దార్, ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణాలకు భూములు అవసరం ఉంటుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణవేణి, సర్వేయర్ శ్రీకాంత్, వీఆర్‌వోలు కిషన్, భూముయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ రహదారిపై కారు బోల్తా



బోల్తా పడిన కారు

బెజ్జంకి: మండలంలోని గాగిల్లాపూర్, బెజ్జంకి క్రాసింగ్ గ్రామాల మధ్య రాజీవ్ రహదారిపై బుధవారం కారు బోల్తా పడి ముగ్గురికి గాయాలయ్యాయి. సిద్దిపేటకు చెందిన గర్భిణీ అయిన పూజితకు కరీంనగర్‌లోని ఓ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించేందుకు ఆమె భర్త ప్రభాకర్‌రెడ్డి కారులో తీసుకువస్తున్నారు. అయితే, కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొనడంతో పూజిత, ఆమె భర్తతోపాటు కారులో ఉన్న మరొకరు గాయపడ్డారు. పూజిత చేతికి బలమైన గాయం అయింది. వారిని 108లో కరీంనగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

ఉపాధ్యాయుల బీమా సొమ్ము స్వాహా..!

- **ఎంఈవో సస్పెన్షన్ తర్వాత వెలుగులోకి**
- **నాలుగు మాసాలుగా ప్రీమియం చెల్లింపులు బంద్**
- **ఆందోళనలో మెదక్, హవేళిఘణాపూర్ ఉపాధ్యాయులు**
- **తనకేమీ తెలియదంటున్న ప్రస్తుత ఎంఈవో**

మెదక్ రూరల్: ప్రభుత్వ ఉపాధ్యాయుల బీమా సొమ్ము స్వాహా అయింది. ప్రతి నెలా వేతనాల్లో నుంచి తీసుకున్న డబ్బు ఎంఈవో బీమా సంస్థకు చెల్లించాలి. కానీ నాలుగు నెలలుగా డబ్బులు చెల్లింపు జరగలేదు. దీంతో ఉపాధ్యాయుల ప్రీమియం డబ్బు చెల్లించాలన్న మెసేజ్‌లు మొబైల్‌కు రావడంతో డబ్బు ఉదంతం వెలుగులోకి వచ్చింది. రెండు మండలాల్లోన్ని ఉపాధ్యాయులకు సంబంధించిన రూ. 4.40 లక్షలు సొమ్మును గతంలో ఇక్కడ పని చేసిన మండల విద్యాధికారి స్వాహా చేసినట్లు తెలుస్తోంది.. మెదక్ మండలం, హవేళిఘణాపూర్ మండలాల్లో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల్లో పని చేస్తున్న 246 మంది ఉపాధ్యాయులు ప్రతినెలా వారి వేతనాల్లో నుంచి బీమా డబ్బు చెల్లిస్తారు. ఈ డబ్బులను ఆయా మండలాల్లోని విద్యాశాఖ అధికారులు వేతనాల బిల్లులు చేసే సమయంలోనే వారికి సంబంధించిన బీమా ప్రీమియం డబ్బును ఎంఈవో ఖాతాలో జమ చేసుకొని ఎల్‌ఐసీలో చెల్లింపు చేస్తారు. కానీ మెదక్ మండలం, హవేళిఘణాపూర్, మెదక్ టౌన్‌లో విధులు నిర్వహిస్తున్న 246 మందికి ఉపాధ్యాయులకు సంబంధించిన మార్చి నుంచి జూలై వరకు బీమా డబ్బులు చెల్లింపు జరగలేదు. ప్రతినెలా ఉపాధ్యాయుల వేతనాల్లో నుంచి రూ.1.10 లక్షలు జమ చేస్తారు. ఆ డబ్బును ప్రతినెలా బీమా సంస్థకు చెల్లించాల్సి ఉంటుంది. కానీ ఉపాధ్యాయుల వేతనాల్లో నుంచి ప్రిమియం డబ్బులు తీసుకున్న మండల విద్యాశాఖ అధికారులు ఆ డబ్బులను బీమా సంస్థలకు చెల్లించలేదు. నాలుగు నెలలుగా బీమా డబ్బుల ప్రీమియం చెల్లించకపోవడంతో రెండు మండలాల్లోన్ని ఉపాధ్యాయుల మొబైల్‌లకు బీమా ప్రీమియం డబ్బులు చెల్లించాలంటూ సమాచారం వచ్చింది. నాలుగు నెలల వేతనాల్లో నుంచి జమ చేసిన బీమా డబ్బులు రూ. 4.40 ప్రతీ నెల తీసుకున్న ఎందుకు చెల్లించలేదన్న దానిపై మండల విద్యాధికార్యాలయంలో ఆరా తీస్తే ఇంకా డబ్బులు జమ చేయలేదన్న విషయం వెలుగులోకి వచ్చింది. ఇప్పటి వరకు విధులు నిర్వహించిన ఎంఈవో నరేష్ సస్పెన్షన్ కావడంతో ఆ స్థానంలో నీలకంఠం పదిహేను రోజుల క్రితం బాధ్యతలు స్వీకరించారు. గతంలోని ప్రీమియం డబ్బులకు సంబంధించిన విషయంలో తనకు ఎలాంటి సంబంధం లేదని ప్రస్తుత ఎంఈవో నుంచి సమాధానం రావడంతో బీమా డబ్బులపై ఎవరిని సంప్రదించాలన్న ఆందోళనలో ఉపాధ్యాయులు ఉన్నారు. బీమా డబ్బులు ప్రతీ నెల తీసుకున్న మండల విద్యాశాఖ అధికారే సొంతానికి వాడుకున్నారన్న విమర్శలు ఉన్నాయి. ప్రతీ నెల చెల్లించాల్సిన డబ్బులు నాలుగు నెలల వరకు ఎందుకు చెల్లించలేదన్న విషయంలో అధికారులు స్పష్టత ఇవ్వడంలేదు. ఎవరి నుంచి సరియైన సమాధానం రాకపోవడంతో రెండు మండలాలకు చెందిన ఉపాధ్యాయులు ఆయా సంఘాల నేతల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లినట్లు తెలిసింది. బీమా డబ్బులు చెల్లించేలా పాత విద్యాధికారిపై ఒత్తిడి తీసుకు వస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం నుంచి వచ్చిన సొమ్మును సకాలంలో జమ చేయాల్సిన అధికారులు ఇలా సొంతానికి వాడుకోవడంపై పలు వురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆ విద్యాధికారిపై పలు ఆరోపణలు ఉన్నాయి. అందులోనూ రూ. 4.5లక్షలు స్వాహా కూడా వెలుగులోకి రావడంతో ఉపాధ్యాయులు ఆయన తీరుపై మండిపడుతున్నారు. వెంటనే బీమా డబ్బులు చెల్లించకుంటే జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం.

పాత విషయాలు నాకు తెలియదు

ఉపాధ్యాయులకు సంబంధించిన బీమా డబ్బులు స్వాహాపై మెదక్ మండల విద్యాధికారి నీలకంఠంను వివరణ కోరగా తనకు పాత విషయాలు తెలియవన్నారు. ఎన్ని నెలల బీమా ప్రీమియం చెల్లించలేదో కూడా తాను చూడలేదన్నారు. తాను బాధ్యతలు ఆగస్టులో బాధ్యతలు స్వీకరించానన్న జూలైకి సంబంధించి డబ్బులు మాత్రం బ్యాంకుల్లో చెల్లిస్తున్నట్లు తెలిపారు.

\- నీలకంఠం, ఎంఈవో

గోవుల తరలింపులో నిబంధనలు గాలికి

- **నర్సాపూర్‌లో డీసీఎం వ్యాన్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు**
- **గోశాలకు తరలిస్తున్న పశువుల వాహనాన్ని అడ్డుకున్న హోంగార్డులపై దాడికి యత్నం**



గోశాలకు తరలించిన దుడ్డెలు



నిబంధనలకు విరుద్ధంగా తరలుతున్న పశువులు

నర్సాపూర్: గోవులను వాహనాల్లో తరలించే క్రమంలో నిబంధనలు పాటించడం లేదు. ఒక వాహనంలో పెద్ద సంఖ్యలో గోవులను తరలిస్తున్నారు. పదుల సంఖ్యలో మూగజీవాలను కుక్కుతుండడంతో అవి ఊపిరాడక ఉక్కిరిబిక్కిరవుతున్నాయి. బుధవారం తెల్లవారుజామున పోలీసులు నర్సాపూర్‌లో గోవులను తరలిస్తున్న వాహనాలను అడ్డుకున్నారు. డీసీఎం వ్యాన్‌లో నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా 16 పశువులను తరలిస్తున్నారు. ఆ వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులోని మూగ జీవాలను మేడ్చల్ సమీపంలోని గోశాలకు తరలించడానికి యత్నించారు. కాగా శివ్వంపేట మండలం గూడూర్ సమీపంలో పశువులను అక్రమంగా తరలించే ముఠాకు చెందిన 15 మంది డీసీఎం వ్యాన్‌ను అడ్డుకొని ఆ వ్యాన్‌లో ఉన్న ఇద్దరు హోంగార్డులను బలవంతంగా కిందకు దించి వారిపై దాడికి యత్నించారు. ఈ క్రమంలో వ్యాన్‌లో ఉన్న పశువులను మరికొందరు వదిలేశారు. దీంతో అవి చెల్లాచెదురుగా వెళ్లిపోయాయి. హోం గార్డులు ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు చెప్పడంతో కేసు నమోదు చేసుకొని డీసీఎం వ్యాన్‌తో పాటు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. విధి నిర్వహణలో ఉన్న హోంగార్డులను అడ్డుకొని వారిపై దాడికి యత్నించిన వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

రెండు వాహనాలు సీజ్

తూప్రాన్: పశువులను ఎర్రగడ్డ సంతకు తరలిస్తున్న రెండు వాహనాలను పోలీసులు సీజ్ చేసి, డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు. వాహనాల్లోని 32 పశువులను గోశాలకు తరలించారు. ఈ సంఘటన బుధవారం తూప్రాన్‌లో చోటు చేసుకుంది. ఎస్‌ఐ పరశురాం కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి నుంచి తూప్రాన్ మీదుగా హైదరాబాద్ ఎర్రగడ్డ పశువుల సంతకు దుడ్డెలు, బర్రెలను రవాణా చేస్తున్నారు. రెండు చిన్న పాటి వాహనాల్లోకి 29 దుడ్డెలు, 3 బర్రెలను రవాణా చేస్తున్నారు. మండలంలోని అల్లాపూర్ శివారులోని టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీ చేస్తున్న పోలీసులకు ఈ వాహనాలు కంటబడ్డాయి. వాటిని సీజ్ చేసి, డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు. వాహనాల్లోని 32 దుడ్డెలు, బర్రెలను హైవే బైపాస్‌లోని గోశాలకు తరలించారు. పశువులను హింసించి రవాణా చేస్తున్నందుకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పరశురాం తెలిపారు.

విద్యార్థినులపై రసాయన దాడి నిందితుల అరెస్ట్

- **10 మంది యువకుల రిమాండ్**

జోగిపేట: జోగిపేట పోలీస్ సర్కిల్ పరిధిలోని వెండికోల్ గ్రామ దారిలో మంగళవారం విద్యార్థినులపై జరిగిన రసాయన దాడి కేసులో నిందితులను అదుపులోకి తీసుకున్నామని పుల్కల్ ఏఎస్‌ఐరాములు తెలిపారు. ఈకేసుకు సంబందించిన వివరాలను ఆయన బుధవారం జోగిపేటలో విలేకరులకు వివరించారు. సంగారెడ్డి పట్టణంలోని ఎస్వీ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న పలువురు విద్యార్థినులు తమ కళాశాల సమయం ముగిసిన అనంతరం మంగళవారం కళాశాల బస్సులోనే తమ ఇళ్ళకు వెళ్తుండగా పుల్కల్ మండలం వెండికోల్ దారిలో శివంపేట వద్ద పలువురు యువకులు బస్సును ఆపి విద్యార్థినులపై రసాయన దాడి జరిపిన సంగతి విదితమే. ఈ కేసుకు సంబంధించి కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామని ఏఎస్‌ఐ రాములు తెలిపారు. దర్యాప్తులో భాగంగా దాడి బాధితులైన విద్యార్థినులు, బస్సులోని ఇతర విద్యార్థులు తెలిపిన ఆనవాళ్ళ ప్రకారం దర్యాప్తు జరుపగా ఒక అనుమానితుడిని పట్టుకుని విచారించగా అతడు నేరం ఒప్పుకోవడమే గాకుండా ఇందులో ప్రమేయం ఉన్న అందరి పేర్లనూ వెల్లడించారన్నారు. ఈ మేరకు అందరినీ అదుపులోకి తీసుకుని విచారించగా వారంతా ఆ నేరం చేశామని ఒప్పుకున్నారన్నారు. పుల్కల్ మండలం శివ్వంపేట, గొంగ్లూర్, సంగారెడ్డి మండలం ఫసల్‌వాది గ్రామాలకు చెందిన ఈదులకంటి ఆంజనేయులు, దేవుని శ్రీనివాస్, నత్తి సతీష్, దేవుని ఉదయ్ కిరణ్, మిర్యాల విష్ణు, జోగుప్రశాంత్, సమర సింహారెడ్డి, భానుప్రసాద్, దత్తును అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించామని ఏఎస్‌ఐ రాములు తెలిపారు. డీఎస్పీ సూచన మేరకు నిందితులను విలేకరుల ఎదుట ప్రవేశపెట్టలేదని ఏఎస్‌ఐ పేర్కొన్నారు.

నాగులపల్లి హైవే బ్రిడ్జి పనులు షురూ

మట్టి నమూనాల పరిశీలనకు డ్రిల్లింగ్ పనులు



నాగులపల్లి వద్ద మట్టి నమూనాలకు డ్రిల్లింగ్ పనులు

తూప్రాన్: అత్యంత ప్రమాదకరమైన నాగులపల్లి చౌరస్తా హైవే బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలయ్యాయి. బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు మట్టి నమూనాలను పరిశీలించేందుకు డ్రిల్లింగ్ పనులు చేపట్టారు. మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణ శివారులో 44వ జాతీయ రహదారి బైపాస్‌లో నాగులపల్లి చౌరస్తా ప్రమాదకరంగా తయారైంది. ప్రమాదకరంగా ఉన్న నాగులపల్లి చౌరస్తా వద్ద బ్రిడ్జి నిర్మాణం చేయాలని ఎంపీ ప్రభాకర్‌రెడ్డి తీవ్రంగా కృషి చేశారు. ప్రమాదాలపై నివేదికలను సమర్పించగా, గత జూన్‌లో కేంద్ర రవాణాశాఖ బ్రిడ్జి నిర్మాణం కోసం రూ. 34.35 కోట్లు మంజూరు చేసింది. అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేయనుండగా, అందుకు జీఎంఆర్ సంస్థ మట్టి నమూనాలు (సాయిల్ టెస్టు) నిర్వహిస్తుంది. ఈమేరకు బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్న హైవే రోడ్డుకు ఇరువైపుల మట్టిని సేకరించేందుకు డ్రిల్లింగ్ పనులు నిర్వహిస్తున్నారు. బ్రిడ్జి నిర్మాణం చేసే ప్రదేశంలో 10 మీటర్ల లోతు వరకు డ్రిల్లింగ్ చేపట్టి, మట్టిని సేకరిస్తున్నారు. మట్టి నమూనాల రిపోర్టు ఆధారంగా నిర్మాణ పనులు జరుగనున్నాయి. జీఎంఆర్ సంస్థ చేపడుతున్న మట్టి నమూనాలను పీఎన్‌జే ప్రాజెక్టు ప్రైవేటు లిమిటెడ్ సంస్థ పర్యవేక్షిస్తుంది. బ్రిడ్జి నిర్మాణం చేపట్టడంతో ప్రమాదాలకు మంగళం కానున్నాయి.

గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించాలి

ఆల్ ఇండియా బంజారా ఎంప్లాయీస్ సేవాసంఘ్ జిల్లా కోకన్వీనర్ సామ్యానాయక్

తూప్రాన్: రాష్ట్రంలోని గిరిజనులకు 10శాతం రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతోపాటు, విద్య, ఉద్యోగ నియామకాల్లో పదోన్నతులు కల్పించాలని ఆల్ ఇండియా బంజారా ఎంప్లాయీస్ సేవా సంఘ్ జిల్లా కో-కన్వీనర్ ఎం. సామ్యానాయక్ అన్నారు. మెదక్ జిల్లా తూప్రాన్‌లో బుధవారం జరిగిన తూప్రాన్ డివిజన్ ఎంప్లాయీస్ కమిటీ ఎన్నికలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తండాలన్నింటినీ కలిపి 500 జనాభా గల తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి, వాటి అభివృద్ధికి రూ. కోటి నిధులను కార్పస్ ఫండ్ మంజూరు చేయాలని తెలిపారు. గిరిజన భాష, వేషాలు, సంస్కృతి, సాంప్రదాయాలను రక్షించే విధంగా గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. కేడర్‌తో సంబంధం లేకుండా ప్రభుత్వ ఉత్తర్వు 342 ప్రకారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు పీజీ ఎంఈడీ, ఎంఫిల్, పీహెచ్‌డీ తదితర ఉన్నత చదువులు చదవడానికి విరుద్ధంగా జారీ చేసిన మెమో 26559ను రద్దు చేసి ఉన్నత చదువులు చదవడానికి అవకాశం కల్పించాలని సామ్యా నాయక్ పేర్కొన్నారు. ప్రమోషన్లలో రిజర్వేషన్ జీవో 2లో ఉన్న అడిక్వెన్సీ పదం తొలగించాలని, 2003 డీఎస్సీ అభ్యర్థులకు 4 సంవత్సరాల సీపీఎస్ ఏరియర్స్ డబ్బులు జీపీఎఫ్‌లో పొందేందుకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని అన్నారు. అమాయక ఎస్సీ, ఎస్టీ అధికారులను ఉన్నతాధికారులు, నాయకులు వేధింపులు ఆపాలని సామ్యా నాయక్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్‌లో పలువురు గిరిజన ఉద్యోగులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లోని ఆర్టీసీ కల్యాణమండపంలో అశోక్‌లేలాండ్ కంపెనీ నిర్వహించిన ఉత్తమ మెకానిక్ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో అవార్డులందుకున్న మెదక్ ఆర్టీసీ డిపో మెకానిక్‌లు

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- శాంతియుతంగా జరిగేందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలి
- 24 గంటలపాటు మద్యం దుకాణాలను మూసివేయించాలి
- కలెక్టర్ భారతిహోళికేరి



సమీక్షలో కలెక్టర్ భారతిహోళికేరి, ఎస్పీ చందనాదీప్తి, ఏఎస్పీ రాంచంద్రారెడ్డి

మెదక్: మత సామరస్యానికి ప్రతీకగా బక్రీద్, వినాయక చవితి పండుగలను ప్రశాంతంగా ఆధ్యాత్మిక వాతావరణంలో జరుపుకోవాలని కలెక్టర్ భారతి హోళికేరి ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్పీ చందనాదీప్తితో కలిసి కలెక్టర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వినాయకచవితి, బక్రీద్ పండుగలు ఒకేసారి వస్తుండడంతో శాంతియుతంగా జరిగేందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అన్నిశాఖలు సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు కృషి చేయాలన్నారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టాలని పోలీసులను ఆదేశించారు. మండపాల వద్ద షార్ట్‌సర్క్యూట్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్‌శాఖ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల నిర్వాహకులు విద్యుత్‌శాఖ నుంచి అనుమతి తీసుకోవాలని కోరారు. రోడ్లపై విద్యుత్ ద్వీపాలను ఏర్పాటు చేయాలని సూచించారు. వినాయక ప్రతిమలను నిమజ్జనం చేయడానికి కొంటూర్ చెరువు వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. క్రేన్లు, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. భక్తుల సంఖ్యకనుగుణంగా నిమజ్జన వేడుకల్లో మంచినీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. నిమజ్జనం ప్రారంభం నుంచి 24 గంటల పాటు మద్యం దుకాణాలను మూసివేయించాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. బక్రీద్ పండగ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఏఎస్పీ రాంచంద్రారెడ్డి, డీఆర్వో రామానుజాచార్యులు, ఆర్‌అండ్‌బీ ఈఈ ప్రదీప్‌రెడ్డి, ఇరిగేషన్ ఈఈ ఏసయ్య, సీఐలు అధికారులు పాల్గొన్నారు.

'నయన జ్యోతి' తో విద్యార్థులకు కంటిసమస్య పరిష్కారం



ఉపాధ్యాయురాలికి నయనజ్యోతి బుక్‌లెట్‌ను అందజేస్తున్న కలెక్టర్

విద్యార్థులకు చిన్నతనంలోనే పోషకాహార లోపంతో దృష్టిలోప సమస్యలు ఏర్పడుతుండడంతో.. 'నయన జ్యోతి' కార్యక్రమం ద్వారా దృష్టిలోపాన్ని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ భారతి హోళికేరి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో చిన్నారుల చూపుకు చేయూతలో భాగంగా జిల్లాలో ఎంపిక చేసిన ఉపాధ్యాయులకు అవగాహన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ తరగతి గదిలో వెనక వరుసలో ఉన్న విద్యార్థులకు చదువుపై ఆసక్తి ఉన్నా.. బోర్డుపై ఉపాధ్యాయుడు రాసే అక్షరాలను గుర్తించక చదువులో వెనకబడుతుంటారు. ఆ విద్యార్థులను గుర్తించి వారిలో ఉన్న లోపాన్ని సరిదిద్దేందుకు నయనజ్యోతి తోడ్పడుతుందన్నారు. జిల్లాలోని 6 నుంచి 10వ తరగతి చదివే 50 వేల మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అవసరమైన విద్యార్థులకు శస్త్రచికిత్సలు సైతం జరుపుతామని తెలిపారు. ఖమ్మం జిల్లాకు చెందిన 'అఖిల కంటి ఆస్పత్రి' వైద్యుల సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కంటి పరీక్షలే కాకుండా రక్త పరీక్షలు నిర్వహించాలని సూచించారు.

200 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడి పర్యవేక్షణ

ప్రతి 200 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడి పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థి ఇంట్లో తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయుల వద్దే ఎక్కువ సమయం గడుపుతారని.. ప్రతి విద్యార్థిని తమ పిల్లలుగా భావించి పరీక్షలు నిర్వహించినపుడే కార్యక్రమం విజయవంతమవుతుందని ఆకాంక్షించారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు జిల్లాలోని వంద పాఠశాలల్లో సులభతర బోధనా పద్ధతులను ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. డ్రాపౌట్స్ శాతాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ ద్వారా బడిబయట పిల్లలను బడిలో చేర్పించినట్లు తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగంతో పాటు ఉపాధ్యాయులు సహకరించి విద్యావ్యవస్థను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

చిన్నారులకు రక్ష టీకా



ఎంఆర్ టీకా బెలూన్‌ను ఎగురవేస్తున్న కలెక్టర్

మెదక్ అర్బన్: తట్టు, పొంగు వ్యాధుల నుంచి చిన్నారులను రక్షించేందుకు ఎంఆర్ టీకా దోహద పడుతుందని కలెక్టర్ భారతిహోళికేరి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ మెదక్ మంజీరా ఆధ్వర్యంలో ఎంఆర్ టీకా వల్ల కలిగే లాభాలపై ఏర్పాటు చేసిన బెలూన్‌ను ఆమె ఎగురవేశారు. టీకాపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఎం అండ్‌హెచ్‌వో వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

జాతీయ ప్రతిభా పురస్కారాలకు 'సిద్దార్థ' విద్యార్థుల ఎంపిక

ఐదేళ్లు అందనున్న ఉపకార వేతనాలు

మెదక్ అర్బన్: కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ ఇటీవల ప్రకటించిన కేంద్ర ప్రభుత్వ జాతీయ ప్రతిభా పురస్కారాలకు సిద్దార్థ ఆదర్శ జూనియర్ కళాశాలకు చెందిన 21 మంది విద్యార్థినీ విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ తెలిపారు. ఈయేడాది ఇంటర్మీడి యట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, సీఈసీ విభాగాల్లో వార్షిక పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన దీపిక, దివ్య బాల, సాయిప్రియ, నాగ దివ్య, శ్రేయ, స్వాతి, సుష్మ, రాజు, ప్రవళిక, నవీన్ కుమార్, తబస్సుమ్ సుల్తానా, సుధా, అంజుమ్, శ్వేత, శిరీష, మౌనిక, సంధ్యా, శ్వేత, వందన, డెబోరా, మల్లేషం ప్రతిభ పురస్కారాలకు ఎంపికయ్యారు. ఈ విద్యార్థులకు ఐదేళ్లపాటు ప్రతిభ పురస్కారాల కింద ఉపకార వేతనాలు అందుతాయి. డిగ్రీలో యేడాదికి రూ.10 వేల చొప్పున మూడేళ్ల పాటు, పీజీలో రూ.20 వేల చొప్పున రెండేళ్ల పాటు కేంద్ర ప్రభుత్వం ఉపకార వేతనాలు అందిస్తుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళా శాల కరస్పాండెంట్ శ్రీనివాస్ చౌదరి, అధ్యాపక బృందం అభినందించారు.



నాగదివ్య



డెబోరా



సంధ్య



శ్వేత



మల్లేశం



సుధ



ప్రవళిక

కరువును తరిమేస్తూ.. రైతు మురిసేటట్టు

- కాళేశ్వరం ద్వారా మెతుకుసీమకు గోదావరి జలాలు
- జిల్లాలో 2.11 లక్షల ఎకరాలకు అందనున్న సాగునీరు
- 55 కి.మీ. మేర ప్రధాన కాలువ నిర్మాణం
- 8 కి.మీ. టన్నెల్, 47 కి.మీ. గ్రావిటీ
- కాల్వల నిర్మాణంపై నేడు మెదక్‌లో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ
- ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు
- సమీక్షించిన కలెక్టర్ భారతిహోళికేరి


కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశానికి హాజరైన పలుశాఖల అధికారులు (ఇన్‌సెట్‌లో కలెక్టర్)

ఆంధ్రజ్యోతి, మెదక్: జిల్లాలో చెప్పుకోదగ్గ సాగునీటి వనరులు లేకున్నా.. ఒకప్పుడు వర్షా ధారంపైనే వరి అధికంగా పండటంతో మెతుకుసీమగా పేరుగాంచిన ఈ ప్రాంతం నేడు కరువుకు నిలయంగా మారింది. పరిస్థితులు తలకిందులై పొలాలు బీళ్లుగా.. రైతులు కూలీలుగా మారిన పరిస్థితులు నెల కొన్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతో జిల్లాకు జలకళ రానుంది. ప్రాజెక్టు నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేసేందుకు సర్కారు శాయశక్తులా ప్రయత్నిస్తోంది. ఇదేగనక పూర్తయితే జిల్లాలో రెండు లక్షలకు పైగా ఎకరాలకు సాగునీరందనుంది. ప్రాజెక్టుకు సంబంధించి కాల్వల నిర్మాణంపై ఇవాళ మెదక్‌లో ప్రజాభిప్రాయ సేకరణ జరగనుంది. ఈ నేపథ్యంలో కాళేశ్వరం ద్వారా ఒనగూరనున్న జల ప్రయోజనాలపై కథనం.

ఏకైక నీటి వనరు ఘణపురం ఆనకట్ట

ఉమ్మడి రాష్ట్రంలో మెదక్ జిల్లాపై అప్పటి పాలకులు శీతకన్ను వేశారు. ఐదు దశాబ్దాల పాలనలో ఒక్కటంటే ఒక్కటీ సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం చేయకపోవడం నాటి వివక్షకు తార్కాణం. కేవలం జంటనగరాల తాగునీటి అవసరాల కోసం మాత్రం సింగూరు ప్రాజెక్టును మంజీరాపై నిర్మించారు. వైఎస్ హయాంలో జలయజ్ఞం పేరుతో హడావుడి చేసినా.. పనులు నత్తనడకన సాగడంతో ఎక్కడా గుంట భూమికి నీరందలేదు. ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సింగూరు కాల్వల నిర్మాణం పనులు పూర్తయినా జిల్లాల పునర్విభజనతో అది సంగారెడ్డి జిల్లాకే పరిమితమైంది. ఇక మెతుకుసీమకు ఏకైక ఆధారంగా నిలిచింది ఒక్క ఘణపురం ఆనకట్ట మాత్రమే. ఈ ఏకైక మధ్యతరహా నీటి వనరుతో 20 వేలకు పైగా ఎకరాలకు సాగునీరందుతోంది. కొంత కాలం వరకు ఘణపురం కాల్వలు కూడా శిథిలావస్థకు చేరాయి. ఇటీవల వీటికి మరమ్మతు చేసి వినియోగంలోకి తెచ్చారు. ఫలితంగా జిల్లాలో ఆ మాత్రమైనా నీరందుతోంది. కేసీఆర్ కొలువుదీరిన తర్వాత ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేస్తోంది. గోదావరి జలాలను సద్వినియోగం చేసుకునేలా కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా మల్లన్న సాగర్ అక్కడి నుంచి మెదక్ జిల్లాకు కాల్వల ద్వారా సాగునీరు అందించనున్నారు.

18 మండలాలు 210 గ్రామాలు.. 2.11 లక్షల ఎకరాలు

ఇప్పటికే సిద్దిపేట జిల్లాలో సొరంగం, కాల్వల నిర్మాణ పనులు సాగుతున్నాయి. మెదక్ జిల్లాలోనూ 55 కి.మీ. మేర కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధాన కాల్వ నిర్మాణం జరగనుంది. జిల్లాలో 20 మండలాలుండగా.. 18 మండలాల్లోని 210 గ్రామాల పరిధిలో 2,11,571 ఎకరాలు సాగులోకి రానున్నాయి. తూప్రాన్, మనోహరాబాద్ మినహా జిల్లాలోని అన్ని మండలాలకు జలాలు అందే విధంగా చర్యలు చేపట్టారు. 13, 17, 18, 19, 22 ప్యాకేజీల కింద పనులు చేపట్టనున్నారు. ఇందుకోసం జిల్లాలో 1,770 ఎకరాల భూమిని సేకరించనున్నారు. తూప్రాన్ ప్రాజెక్టు పరిధిలో 17, 18, 19 ప్యాకేజీలు ఉండగా, ఇప్పటికీ 223 ఎకరాల భూసేకరణ పూర్తి చేశారు. సిద్దిపేట జిల్లా రిమ్మనగూడ నుంచి మెదక్ జిల్లా తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లికి వరకు ప్యాకేజీ-17, గుండ్రెడ్డిపల్లి నుంచి నర్సాపూర్ మండలం మహ్మద్‌నగర్ వరకు ప్యాకేజీ-18, మహ్మద్‌నగర్ నుంచి సంగారెడ్డి జిల్లా సింగూర్ వరకు ప్యాకేజీ-19ని చేపడుతున్నారు. తూప్రాన్ మండలం మల్కాపూర్ నుంచి నర్సాపూర్ మండలం నాగులపల్లి వరకు 55కి పైగా కి.మీ. పొడవు కాలువలు నిర్మించనున్నారు. ఇందులో టన్నెల్ పొడవు 8 కి.మీ, 47 కి.మీ. పొడవు కాలువ గ్రావిటీ నిర్మాణం చేయనున్నారు. అత్యధికంగా నర్సాపూర్, శివ్వంపేట మండలాల్లో 48,119, పాపన్నపేటలో 23,389 ఎకరాలు కాగా అతి తక్కువగా మెదక్ మండలంలో కేవలం 1,050 ఎకరాలకు మాత్రమే గోదావరి జలాలు అందనున్నాయి. ఆయా మండలాల పరిధిలోని చెరువులు, కుంటలను నింపేలా నిర్మాణాలను డిజైన్ చేశారు.

నేడు పర్యావరణంపై ప్రజాభిప్రాయ సేకరణ

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా పర్యావరణ అనుమతుల కోసం ఇవాళ మెదక్‌లో ప్రజాభిప్రాయ సేకరణ జరగనుంది. ఉదయం 11 గంటలకు బాలాజీ గార్డెన్స్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ భారతిహోళికేరి తెలిపారు. ఈ అంశంపై 210 గ్రామాల్లో చాటింపు వేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాట్లపై బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గురువారం జరగనున్న సమావేశానికి వేయి మందికి పైగా రైతులు, నాయకులు హాజరుకానున్న నేపథ్యంలో పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని ఎస్పీ చందనాదీప్తికి ఆమె సూచించారు. ప్రజాభిప్రాయ సేకరణలో పర్యావరణంపై మాత్రమే సూచనలు, అభిప్రాయాలు, వినతులు స్వీకరిస్తామని భూ సేకరణ, పరిహారం చెల్లింపుల విషయంలో రైతాంగం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం అందుతుందన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సురేష్‌బాబు, ఏఎస్పీ రాంచంద్రారెడ్డి, నీటి పారుదల శాఖ ఈఈ యేసయ్య, సీఐలు, అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రాజెక్టు వివరాలు

జిల్లాలో కాళేశ్వరం ప్రధాన కాలువ	55 కి.మీ.
సాగునీరు అందనున్న మండలాలు	18
గ్రామాల సంఖ్య	210
ఆయకట్టు విస్తీర్ణం	2,11,571ఎకరాలు
సేకరించనున్న భూమి	1,770 ఎకరాలు
జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీలు	5

జిల్లాలో అందనున్న సాగునీటి వివరాలు

మండలం పేరు	ఆయకట్టు విస్తీర్ణం (ఎకరాల్లో)
చేగుంట	2,583
నార్సింగి	3,900
రామాయంపేట	13,488
నిజాంపేట	15,016
కౌడిపల్లి, చిలప్‌చెడ్	13,618
కొల్చారం	9,216
అల్లాదుర్గం	9,216
రేగోడు	2,570
టేక్మాల్	18,921
పెద్దశంకరంపేట	13,772
పాపన్నపేట	23,389
వెల్దుర్తి	13,958
హవేళీఘణపూర్	6,550
మెదక్	1,050
చిన్నశంకరంపేట	16,600
నర్సాపూర్, శివ్వంపేట	48,119
మొత్తం	2,11,571

కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవు

- అవగాహన కల్పించాకే నిర్మాణం చేపట్టాలి
- ప్రజాభిప్రాయ సేకరణను వాయిదా వేయాలి
- సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి



మెదక్: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వలన కలిగే సామాజిక ఆర్థిక ప్రభావాల రిపోర్టును తెలుగు భాషలో ప్రజల ముందుంచి, అవగాహన కల్పించాకే ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్ భారతి హోళికేరికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం అనుమతుల ప్రక్రియలో భాగంగా ఈ నెల 22 నుంచి 26వ తేదీ వరకు 15 చోట్ల ప్రజాభిప్రాయ సేకరణ సమావేశాలు అధికారులు నిర్వహిస్తున్నారని అన్నారు. బహిరంగ ప్రజా విచారణకు ముందు పాటించాల్సిన విధి విధానాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఆరోపించారు. ప్రాజెక్టు పనుల ప్రభావంపై అంచనా నివేదిక తయారు చేసి ముందస్తుగా ప్రజల ఎదుట ఉంచాలన్నారు. చట్ట ప్రకారం ప్రాజెక్టు నిర్వాసితులకు 30 రోజుల ముందు పర్యావరణ ప్రభావ నివేదికను అందించాల్సి ఉన్నా అధికారులు నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. పర్యా వరణ ప్రభావ నివేదిక ముసాయిదా తెలుగులో కాకుండా సారాంశం మాత్రమే తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వెబ్‌సైట్‌లో పెట్టారన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడానికి కావాల్సిన అనుమతులు పర్యావరణ, అటవీశాఖ, కేంద్ర జల వనరుల మండలి నుంచి వన్య ప్రాణి సంరక్షణకు సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి అనుమతులు రాలేదని తెలిపారు. ఇది 1986 పర్యావరణ పరిరక్షణ చట్టం సెక్షన్ 16 ప్రకారం ఉల్లంఘించడమేనన్నారు. ప్రాజెక్టు నిర్మాణం వల్ల జరిగే పర్యావరణ పరిణామాలపై ప్రభుత్వానికి అంచనాలు లేవని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో జిల్లాలో గురువారం జరగనున్న ప్రజాభిప్రాయ సేకరణను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.

చూరెక్కిన చింతకాయ!

- గణపయ్యకు నైవేద్యం పెట్టేదెట్లా?
- కిలో చింతకాయ రూ.180
- ఆకాశాన్నంటుతున్న చింతపండు ధర



మెదక్: పార్వతి పరమేశ్వరుని పుత్రుడైన వినాయకుడి పుట్టిన రోజు వినాయక చవితి. తొలి పండుగ వినాయక చవితి నాడు పిల్లలు, పెద్దలనే తేడా లేకుండా స్వామికి పూజలు చేస్తారు. ఈ నెల 25న భాద్రపద శుద్ధ చతుర్థి రోజు వినాయక చతుర్థితో పండుగల సీజన్ ప్రారంభమవుతోంది. దేవతలందరిలో మిన్నగా వినాయకుడి పుట్టిన రోజున బొజ్జగణపయ్యకు ఉండ్రాళ్లు, కుడుములతో పాటు కొత్త చింతకాయ పచ్చడిని నైవేద్యంగా సమర్పించడం ఆచారం. చింతకాయ పచ్చడి అంటే అందరికీ నోరూరుతుంది. ఈ సంవత్సరం చింతకాయ ధరలు ఆకాశనంటుతున్నాయి. ప్రతీ సంవత్సరం కిలో చింతకాయ రూ.40 వరకు వ్యాపారులు విక్రయించగా ఈ సంవత్సరం రూ.180కు మెదక్ మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే చింతకాయ కాపు చాలా వరకు తగ్గింది. ఒక్కో చెట్టుకు సుమారుగా 10 నుంచి 15 క్వింటాళ్ల వరకు చింతకాయ కాసేదని, ఈ ఏడు అందులో సగానికి తగ్గిందని శమ్నాపూర్ తండా గిరిజన రైతు శంకర్‌నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడు చింతకాపు చాలా ముందుగానే కాసినప్పటికీ చాలా తక్కువగా పూత పూయడం.. దానికి తోడూ ఈదురుగాలులకు పువ్వు చాలా వరకు రాలిపోయింది. చింతపండు ధర కూడా ఎన్నడూ లేని విధంగా రూ. 220కు కిలో చొప్పున శుద్ధి చేసిన పండును విక్రయిస్తున్నారు. సీజన్‌కు ముందుగానే వ్యాపారులు చెట్లను లీజుకు తీసుకుంటారు. అయితే ఈ ఏడు చింతకాపు తక్కువగా ఉండడంతో లీజుకు తీసుకోవడానికి కూడా ముందుకు రావడం లేదని చెట్ల యాజమానులు వాపోతున్నారు.

చింతకాయ బాగా పిరమైంది

- శంకర్‌నాయక్, చిరు వ్యాపారి



చింతకాయ కాత బాగా తగ్గిపోవడంతో ఈ సంవత్సరం చాలా పిరమైంది. పోయిన సంవత్సరం కాత బాగా ఉండే. ఈ ఏడు చెట్లకు చింతకాయ కనబడతలేదు. పొద్దటి నుంచి సాయంత్రం వరకు చేన్లు, పొలం గట్ల వెంట తిరిగి కాస్తంత చింతకాయ తెంపుకొస్తున్నాం. మార్కెట్‌లో అమ్ముకుందామనుకుంటే ధర ఎక్కువగా ఉందని అంటున్నారు. మార్కెట్‌లో అన్ని సరుకుల ధరలు ఎక్కువగానే ఉన్నాయి. అన్నింటితో పాటు చింతకాయ ధర కూడా పెరిగిపోయింది.

సినిమాలు

నర్సాపూర్

సాయి	జయ జానకీనాయక
శ్రీనివాస	నేనేరాజు నేనే మంత్రి

రామాయంపేట

సంతోష్	నక్షత్రం
సాయిరామ్	ఫిదా

పెద్దశంకరంపేట

లక్ష్మి	జయ జానకీనాయక

మెదక్

సినీమ్యాక్స్	జయ జానకీనాయక
గంగినేని	నేనేరాజు నేనే మంత్రి
సాగర్	లై

సాగునీటి పథకాలకు ప్రతిపక్షాల అడ్డు

- కాళేశ్వరం నిర్మాణంతోనే జిల్లా సస్యశ్యామలం
- రైతులంతా అనుకూలంగా అభిప్రాయం తెలపాలని కోరిన టీఆర్ఎస్

మెదక్ రూరల్: సాగునీటి ప్రాజెక్టులకు ప్రతిపక్షాలు అడ్డుపడుతూ రైతు వ్యతిరేకులుగా మారుతున్నాయని టీఆర్ఎస్ మండల పార్టీ నేతలు ఆరోపించారు. బుధవారం మెదక్‌మండల నాయకులు కిష్టయ్య, హవేళిఘణాపూర్ పార్టీఅధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు నారాయణ, లింగంలు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం రైతాంగం శ్రేయస్సుకోసం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి ప్రాజెక్టులు నిర్మించేందుకు ముందుకు వస్తుంటే ప్రతిపక్షాలు మాత్రం తమ ఉనికి పోతుందన్న ఉద్దేశంతో ప్రాజెక్టులను ఆపేందుకు కోర్టులో కేసులు వేస్తున్నారని ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి మల్లన్నసాగర్ నుంచి జిల్లాకు సాగునీరు అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మల్లన్న సాగర్ నుంచి నీరు వస్తే జిల్లాలోని బీడు భూములన్నీ పచ్చని పంటలతో సస్యశ్యామలవుతుందని పేర్కొన్నారు. గురువారం మెదక్‌లో జరిగే ప్రజాభిప్రాయ సేకరణలో రైతులంతా ప్రాజెక్టుల నిర్మాణం వైపే ఉంటారన్నారు. కొంతమంది రైతుల కోసం వేలాది కుటుంబాలకు కష్టాలు తెచ్చే విధంగా వ్యవహరించడం మంచిది కాదన్నారు. జిల్లాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వంతో పాటు ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి తనవంతు కృషి చేస్తున్నారన్నారు. రైతులంతా కలిసి కట్టుగా ప్రాజెక్టుల నిర్మాణం కోసం తమ గళం వినిపించాలన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్ఎస్ నేతలు


ఆర్థిక సాయం అందజేస్తున్న కంఠారెడ్డి గారి తిరుపతిరెడ్డి

నర్సయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

హవేళీఘణపూర్: బుధవారం మండల పరిధిలోని సర్దన గ్రామంలో పూరిగుడిసె కాలిపోయి వీధిన పడిన ఒడ్డె నర్సయ్య కుటుంబానికి డీసీసీ కార్యదర్శి తిరుపతిరెడ్డి రూ. 10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశాడు. అలాగే గ్రామంలోని ఎల్లమ్మ ఆలయానికి మైక్‌సెట్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సహాయం చేయడం దైవకృప అని, ప్రతీ ఒక్కరూ సామాజిక సేవ చేయాలని, ఈ సేవలోనే సంతృప్తి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డీసీసెల్ జిల్లా అధ్యక్షుడు పల్లె రాంచంద్రాగౌడ్, రాజేశ్వర్‌రావు, రాంచందర్‌రావు, సిద్దాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'పేట'లో తపాలా ఉద్యోగుల సమ్మె


పెద్దశంకరంపేటలో సమ్మె చేస్తున్న తపాలా సిబ్బంది

పెద్దశంకరంపేట : ఆలిండియా గ్రామీణ సేవకే యూనియన్ పిలుపు మేరకు పెద్దశంకరంపేట లోని తపాలా శాఖ కార్యాలయం ఎదుట పేట మండల తపాలా సిబ్బంది బుధవారం సమ్మె చేపట్టారు. తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. తపాలా ఉద్యోగుల వేతనాలను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పేట మండల తపాలా సిబ్బంది సాయాగౌడ్, మాణయ్య, గంగారాం, రాఘవేందర్, శంకర్, స్వాతి, రవివర్మ, తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

- పట్టణ సీఐ భాస్కర్

మెదక్ అర్బన్: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పట్టణ సీఐ భాస్కర్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలో హోండా షోరూంలో బజాజ్ సీటీ100 ఎలక్ట్రిక్ స్టార్ట్ ఫీచర్‌తో తయారైన బైక్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటపుడు లైసెన్స్, ఆర్సీ, హెల్మెట్లు కలిగి ఉండాలన్నారు. అనంతరం షోరూం ఎండీ సంతోష్ మాట్లాడుతూ సీటీ100 అత్యంత ప్రజాదరణ పొందిన నమ్మకమైన బైక్ అన్నారు. అత్యధిక మైలేజ్, అత్యుత్తమ నాణ్యతతో అతితక్కువ ధరలోనే లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హోండాషోరూం ఎండీ నవీన్, శివరాజేందర్ తదితరులు పాల్గొన్నారు.


నూతన బజాజ్ సీటీ 100ను ఆవిష్కరిస్తున్న సీఐ భాస్కర్

'జిల్లాలో 80 శాతం మేర సాగు విస్తీర్ణం'


మల్కాపూర్ పంట పొలంలో జీవామృతం తయారీని, పొలాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

పెద్దశంకరంపేట : మెదక్ జిల్లాలో దాదాపు 80 శాతం మేర వివిధ రకాల పంటలు ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్నారని జిల్లా వ్యవసాయాధికారి పరశురాం అన్నారు. బుధవారం పెద్దశంకరంపేట మండల పరిధిలోని మల్కాపూర్ శివారులో రాజు పంటపొలంలో సేంద్రియ వ్యవసాయ విధానాన్ని పరిశీలించారు. మొత్తం జిల్లాలో 94,117 హెక్టార్లలో పంటల సాగులక్ష్యం పెట్టుకోగా 78,420 హెక్టార్లలో వివిధ రకాల పంటలు వేయడం జరిగిందన్నారు.

జిల్లాలో 526 ఎకరాలలో సేంద్రియ వ్యవసాయం చేయడం కోసం 470 మంది రైతులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం చేయడం వల్ల అధిక దిగుబడులు సాధించ వచ్చన్నారు. ఎక్కువగా వరి, మొక్కజొన్న, పత్తి, ఆరుతడి పంటలను సాగు చేస్తున్నారన్నారు. వేపకషాయం, గోమూత్రం రావి ఆకుల తదితర వస్తువులతో జీవామృతం తయారు చేసుకోవాలన్నారు. జిల్లాకు 120 ట్రాక్టర్లు మంజూరు అయ్యాయని, 8,388 ఇతర వ్యవసాయ, పనిముట్లు మంజూరయ్యాయన్నారు. ప్రస్తుతం పత్తిపంట మీద గులాబి రంగు పురుగు తొలిచి వేస్తుందని రైతుల సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి రత్న, ఏఈవోలు సావిత్రి, జ్యోత్స్న, స్వాతి, తదితరులున్నారు.

'విమోచనా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి'

అల్లాదుర్గం : సెప్టెంబరు 17 తెలంగాణ విమోచనా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరుతూ బుధవారం బీజేపీ అల్లాదుర్గం మండల అధ్యక్షుడు కాళ్ల రాములుఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం ఎందరో విద్యార్థులు ఆత్మబలిదానాలకు పాల్పడ్డారని, వీరి గాధలను పాఠ్యాంశాలలో చేర్చాలన్నారు. విమోజన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేస్తూ. ఆర్ఐ శివకుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, రమేష్, సాయిలు, వీరేశం, అంబర్‌సింగ్ ఉన్నారు.


ఆర్ఐకి వినతి పత్రాన్ని అందజేస్తున్న బీజేపీ నాయకులు

చౌరస్తా బస్టాప్ వద్ద స్టోన్‌డస్ట్‌తో రోడ్డు వేసిన మున్సిపల్ అధికారులు

మెదక్: హమ్మయ్యా.. ఎట్టకేలకు మున్సిపల్ అధికారులు స్పందించారు. చిన్న వర్షానికే బురదమయం అయ్యే రాందాస్ చౌరస్తా బస్టాప్ వద్ద గుంతలు పూడ్చి స్టోన్‌డస్ట్‌తో రోడ్డు వేశారు. ఈ నెల 8న 'అడుగేస్తే నరకమే.. రోడ్లన్నీ బురదమయం' శీర్షికన ప్రచురితమైన కథనానికి బల్దియా ఇంజనీర్లు స్పందించి రోడ్డు వేశారు. రోడ్డంతా గుంతలు.. బురదమయం కావడంతో ప్రయాణికులు కాలు జారి బురదలో పడడం, వాహనచోదకులు అదుపుతప్పి పడిపోయిన సంఘటనలు తరచుగా చోటు చేసుకుంటున్నాయి. బుధవారం మున్సిపల్ సిబ్బంది బురదనంతా తొలగించి స్టోన్ డస్ట్ చల్లారు. అయితే ఆ తొలగించిన బురద కాస్త పక్కనే ఉన్న డ్రైన్‌లో పడడంతో మురుగునీరు ప్రవాహానికి అడ్డుపడింది. దాంతో నీరంతా నిలిచిపోయి ఆ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతోంది. డ్రైనేజీ పక్కనే చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటున్న వారికి ఇబ్బందిగా పరిణమిస్తోంది. ఓ సమస్య పరిష్కారం అయ్యిందంటే.. మరో సమస్య తిష్ట వేసుకుంటోంది మెదక్ బల్దియాలో.


రాందాస్ చౌరస్తా బస్టాప్ వద్ద స్టోన్‌డస్ట్ పోసి పూడ్చిన గుంతలు, డ్రైనేజీలో మట్టి పేరుకుపోవడంతో నిలిచిపోయిన మురుగునీరు

❖ ఆంధ్రజ్యోతికి ఫోన్ చేయండి
◆ ప్రకటనలు ఇచ్చేందుకు.. 9703018476
◆ దినపత్రిక చందాదారుడిగా చేరేందుకు.. 8121626268
◆ మీ ప్రాంత సమస్యలను మాకు చెప్పేందుకు.. 9985406529

సోలార్‌ప్లాంట్ల అక్రమాలపై చర్యలేవీ..?

- ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదు ?
- ఆర్డీవోను నిలదీసిన సభ్యులు
- సమావేశంలో 'ఆంధ్రజ్యోతి' కథనాల ప్రస్తావన
- వాడివేడిగా టేక్మాల్ మండల పరిషత్ సమావేశం

టేక్మాల్: సోలార్‌ప్లాంట్ల నిర్మాణంలో చెరువులు, కుంటలు, ప్రభుత్వ, అసైన్డ్, అటవీభూములు అన్యాక్రాంతమైన విషయాన్ని 'ఆంధ్రజ్యోతి' పత్రిక వెలుగులోకి తీసుకువచ్చినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని టేక్మాల్ మండల పరిషత్ సభ్యులు అధికారులను నిలదీశారు. విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. బుధవారం టేక్మాల్ ఎంపీపీ సమావేశ మందిరంలో అధ్యక్షురాలు అంజమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మెదక్ ఆర్డీవో నగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ ముక్తార్, ఎంపీటీసీ సిద్ధయ్య, కోఆప్షన్ మెంబర్ సలీంలు మాట్లాడుతూ చెరువులు, కుంటలు, ఫారెస్టు భూములల్లో అనుమతి లేకుండానే సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో వరుస కథనాలు ప్రచురితమైనా అధికారుల్లో చలనం లేదన్నారు. సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసిన భూముల వివరాలు తప్పుల తడకగా సభ్యుడు సిద్దయ్య అభివర్ణించారు. భూ కుంభకోణంలో మెదక్ ఆర్డీవో నగేష్ హస్తం ఉందనే పుకార్లు వెల్లువెత్తుతున్నాయని ఆరోపించారు. భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డులు జిరాక్స్‌షాపుల్లో ప్రత్యక్షమవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసైన్డ్ భూములు, చెరువులు, కుంటలు సైతం కబ్జాకు గురైనా అధికారులు పట్టించుకోవడం లేదని, తూతూ మంత్రంగా ఒకచోట ఆక్రమణ తొలగించి చేతులు దులుపుకున్నారని సలీం, సిద్ధయ్యలు ధ్వజమెత్తారు. ఎంపీపీ సమావేశానికి తహసీల్దార్ హాజరుకాకుండా, దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో సభ్యులు అసహనాన్ని వ్యక్తం చేశారు. ఎంపీటీసీ సిద్ధయ్య మాట్లాడుతున్న సమయంలో, ఇలా గొంతు చించుకుంటే సమస్యలు పరిష్కారం కావని అధికారులు అనడంతో కోఆప్షన్ మెంబర్ కలగజేసుకొని ప్రజాప్రతినిధుల గొంతు నొక్కడమే అధికారుల పనా అంటూ నిప్పులు చెరిగారు. ఎంపీడీవో విష్ణువర్ధన్ పనితీరుపై జడ్పీటీసీ ముక్తార్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకసారి గ్రామసభ నిర్వహించిన తర్వాత మళ్లీ గ్రామసభ ఎలా నిర్వహిస్తారన్నారు. ఒక మండల అధికారి అయి ఉండి ఇలా చేస్తే ఎలా అని ఎంపీడీవో విష్ణువర్దన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూముల్లో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్ల అంశంపై చర్చ జరిగే వరకు సభను కొనసాగించమని ఎంపీటీసీ సిద్ధయ్య, కోఆప్షన్ మెంబర్ సలీం డిమాండ్ చేయడంతో ఆర్డీవో కలుగజేసుకొని ప్రత్యేకసర్వే నిర్వహించి తప్పులుంటే చర్యలు తీసుకుంటామన్నారు. తంప్లూర్‌లో గ్రామ సర్పంచ్ తీర్మానాలు ఇవ్వడం లేదని ఎంపీటీసీ సంధ్యారాణి సభదృష్టికి తీసుకురాగా జడ్పీటీసీ ముక్తార్ కలగజేసుకొని సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.


సమావేశానికి హాజరైన సభ్యులు

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

- మెదక్ ఆర్డీవో నగేష్

మెదక్ జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో టేక్మాల్ మండలం ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు. బుధవారం జరిగిన టేక్మాల్ ఎంపీపీ సమా వేశంలో సభ్యులనుద్దేశించి మాట్లాడారు. వ్యక్తిగత పరిశుభ్రత, స్వచ్ఛభారత్, హరితహారం కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన హరితహార కార్యక్రమాన్ని ప్రతీ గ్రామంలోని ప్రజలు మొక్కలు నాటేలా చూడాలన్నారు. అక్టోబర్ 2వ తేదీ వరకు టేక్మాల్ మండలం ఆదర్శ మండలంగా తీర్చిది ద్దేందుకు గ్రామ ప్రజలతో పాటు వార్డు సభ్యులను, ప్రజలను అధికారులతో కలిసి స్వచ్ఛభారత్ కార్య క్రమం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు విష్ణుకుమార్, నర్సింలు, కృష్ణ, చంద్రశేఖర్, ప్రజాప్రతినిధులు పౌలు, సూర్యపద్మమ్మ, సంధ్యారాణి, నాగమణి, నాయకులు మల్లయ్య, సర్వన్, పార్వతిలతో పాటు ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ గ్రామాల శాఖల అధికారులు పాల్గొన్నారు.


జేసీ సురేశ్‌బాబుకు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

- జేసీకి వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు

మెదక్ మున్సిపాలిటీ: తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు చోళ రాంచరణ్ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ సురేశ్‌బాబును కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో విమోచన దినోత్సవాన్ని జరపాలన్న ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చాక విమోచన దినోత్సవాన్ని విస్మరించడం విడ్డూరంగా ఉందన్నారు. నాడు ప్రశ్నించిన నాయకులు నేడు ఎందుకు సమాధానం ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడిచినప్పటికీ నేటికి కూడా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకపోవడం సిగ్గుచేటన్నారు. సెప్టెంబర్ 17న రాష్ట్ర విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని లేనిపక్షంలో ఈ ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కటికె శ్రీనివాస్, రమేశ్ గౌడ్, సుధాకర్‌రెడ్డి, బాలరాజు, గోదల మల్లేష్, రాజేంద్రప్రసాద్, సాయిబాబాగౌడ్, నల్లాల విజయ్, నవీన్‌గౌడ్,సాయిగౌడ్, కర్నాకర్, అర్జున్, నాగరాజు, మల్లేశం, మహేష్, పూర్ణచందర్, జనార్దన్, శేఖర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

డప్పు, చెప్పుకు రూ. 2,000 పెన్షనివ్వాలి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్లారం రత్నయ్య


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు రత్నయ్య, నేతలు

మెదక్ రూరల్: కుల వృత్తులకు ఇస్తున్నట్లుగానే డప్పు, చెప్పుకు రూ. 2000 పెన్షన్ ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్లారం రత్నయ్య డిమాండ్ చేశారు. మెదక్ పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం కులవృత్తులకు ఎలా పెన్షన్ చెల్లిస్తుందో అదే విధానంలో డప్పు, చెప్పుకు కూడా పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. తరతరాలుగా దళితులు గ్రామానికి ఎంతోసేవ చేశారన్నారు. అన్ని ప్రభుత్వాలు మాటలు చెబుతున్న అభివృద్ధిపై శ్రద్ధ పెట్టడంలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లద్ద నర్సింలు, జిల్లా అధ్యక్షుడు పుర్రె ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర లింగం, రాములు, స్వామి, హరిప్రసాద్, రామకృష్ణ, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ గ్రామాలుగా మారుస్తాం

- జిల్లా కో ఆర్డినేటర్ రాజు

రేగోడు : ప్రధానమంత్రి సాక్షర అభియాన్ పథకం కింద ప్రతి గ్రామాన్ని డిజిటల్ గ్రామంగా చేపట్టేందుకు కృషి చేస్తున్నామని మెదక్ సీఎస్‌సీ జిల్లా కోఆర్డినేటర్ రాజు అన్నారు. బుధవారం మెదక్ డీపీవో అశోక్ సమక్షంలో మండల పరిషత్ కార్యాలయంలో డిజిటల్ తరగతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జానయ్య, ఈవోపీ ఆర్డీ బన్సీలాల్, సర్పంచులు సునీత, కిషన్, రవీందర్, సంగమేశ్వర్, ఎంపీటీసీ అనితరామాగౌడ్, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మున్నూరి కిషన్, టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వినోద్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

'పత్తిపంటకు పురుగు పట్టకుండా అధికారులను అప్రమత్తం చేశాం'


ఫెర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న పరశురాం

అల్లాదుర్గం : పత్తిపంటకు ఇతర జిల్లాలో సోకిన గులాబీ పురుగు ఆశించడంతో జిల్లాలోని పత్తి పంటకు ఈ పురుగు సోకకుండా అధికారులను అప్రమత్తం చేశామని వ్యవసాయశాఖ జిల్లా అధికారి పరశురాం అన్నారు. బుధవారం అల్లాదుర్గం మండలంలో అమృతఫలం పథకం కింద సేంద్రియ పద్ధతిలో సాగుచేస్తున్న పెసర, మినుము తదితర పంటలతో పాటు పత్తి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ ఎరువులతో పంటలను సాగుచేస్తే తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడి వస్తుం దన్నారు. అమృతఫలం పథకం కింద సేంద్రియ ఎరువుల విధానంతో సాగుచేసిన ఈ పంటలతో రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, ఆశించినదాని కంటే అధిక దిగుబడి వస్తుందని వివరించారన్నారు. పత్తిపంటకు లింగాకర్షక బుట్టలను వాడడం, వేప నూనెను పిచికారి చేయాలని రైతులకు సూచించారు. అనంతరం స్థానిక ఫెర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈయన వెంట స్థానిక ఏవో నాగమణి, ఏఈవోలు మంజుల, మహేష్ తదితరులు ఉన్నారు.

సేంద్రియ సాగుపై అవగాహన ఉండాలి

- వరి పంటను పరిశీలించిన ఏడీఏ మనోహర

మెదక్ రూరల్: సేంద్రియ సాగుపై రైతులు అవగాహన పెంచుకోవాలని ఏడీఏ మనోహర సూచించారు. అమృతఫలంలో భాగంగా బుధవారం మండలపరిధిలోని నర్సిఖేడ్, రాజ్‌పల్లి గ్రామాల శివారులోని వరిపంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అజాలా వల్ల కలిగే లాభాలను రైతులకు వివ రించారు. అజాల వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో రెబల్‌సన్‌తో పాటు అధికారులు, రైతులుఉన్నారు.


పంట పొలంలో వినియోగ విధానాన్ని వివరిస్తున్న ఏడీఏ మనోహర

వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు పొంది ఉండాలి

- మెదక్ ఎంవీఐ రుబీన పర్వీనా

రేగోడు : వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు పొంది ఉండాలని, లైసెన్సు కోసం మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకుంటే సులభంగా అందిస్తామని మెదక్ ఎంవీఐ రుబీనా పర్వీనా అన్నారు. బుధవారం రేగోడు ఎస్ఐ జానయ్య ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్సు మేళాను రేగోడులో నిర్వహించారు. ఈ మేళాలో 345 మంది డ్రైవింగ్ లైసెన్సు కోసం దరఖా స్తులు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మెదక్ ఆర్టీవో కార్యాలయం హోంగార్డ్ సతీష్, నాయకులు, డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


మేళాలో మాట్లాడుతున్న రుబీనా పర్వీనా

❖ ఆంధ్రజ్యోతికి ఫోన్ చేయండి

◆ ప్రకటనలు ఇచ్చేందుకు.. 9703618706

◆ దినపత్రిక చందాదారుడిగా చేరేందుకు.. 8121626268

◆ మీ ప్రాంత సమస్యలను మాకు చెప్పేందుకు.. 9985410927

గణేష్ మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి

ఇంటర్వ్యూ

● ఎస్ఐ వెంకట్‌రాజ్‌గౌడ్



వెంకటరాజ్‌గౌడ్

నర్సాపూర్: గణేష్ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసే మండపాల వద్ద నిర్వాహకులు తగు జాగ్రతలు తీసుకోవాలని నర్సాపూర్ ఎస్ఐ వెంకట్‌రాజ్‌గౌడ్ ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

గణేష్ నవరాత్రుల సందర్భంగా పోలీసు శాఖ ఎటువంటి చర్యలు తీసుకుంటుంది..?

గణేష్ నవరాత్రుల సందర్భంగా పోలీసుశాఖ ముందస్తు చర్యలు తీసుకుంటుంది, ప్రజలు, నిర్వాహకులు ప్రశాంతంగా నవరాత్రులు ముగిసేందుకు సహకరించాలి.

గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకునే వారు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి..?

మండపాలు ఏర్పాటు చేసుకునే వారు ముందస్తుగా అధికారుల అనుమతులు ఖచ్చితంగా తీసుకోవాలి. మండపాల స్థలం ఇతురులకు ఎటువంటి అటంకం కలగకుండా ఉండాలి. నిర్వాహకులు ఎప్పుడు మండపాల వద్ద అందుబాటులో ఉండాలి.

నవరాత్రుల సందర్భంగా డీజేకు అనుమతి ఉందా..?

నవరాత్రులు జరిగినన్ని రోజులతో పాటు వినాయకుడి నిమజ్జనం నాడు కూడా ఎట్టి పరిస్థితిలో డీజే వినియోగించకూడదు. దానికి అనుమతులు లేవు.

ప్రజలకు నవరాత్రుల సందర్భంగా మీరిచ్చే సూచన..?

నవరాత్రుల సందర్భంగా వదంతులు, పుకార్లు ప్రచారం జరిగితే వాటిని నమ్మకుండా పోలీసుల దృష్టికి తీసుకురావాలి.

నేడు 'కాళేశ్వరం'పై ప్రజాభిప్రాయ సేకరణ

● ఆర్డీవో వెంకటేశ్వర్లు

నర్సాపూర్: కాళేశ్వరం ప్రాజెక్టు కాలువ నిర్మాణం కోసం భూ సేకరణ చేసిన విషయంపై ఈనెల 24వ తేదీన జిల్లా కేంద్రం మెదక్‌లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు నర్సాపూర్ ఆర్డీవో బీ.వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వెకంటేశ్వర్లు విలేకరులతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నర్సాపూర్, శివ్వంపేట, కౌడిపల్లి మండలాల నుంచి వెళ్తుందన్నారు. శివ్వంపేట మండలంలో దంతాన్‌పల్లిలో 71 మంది రైతుల నుంచి 63.13ఎకరాలు, కొంతాన్‌పల్లిలో ఎనిమిది మంది రైతుల నుంచి 14.19ఎకరాలు, నర్సాపూర్ మండలంలో చిన్నచింతకుంటలో 29 మంది రైతుల నుంచి 14.13ఎకరాలు, రెడ్డిపల్లిలో 121మంది రైతుల నుంచి 151.05ఎకరాలు, మంతూరులో 100మంది రైతుల నుంచి 80.09ఎకరాలు, తుజాల్‌పూర్‌లో 87మంది రైతుల నుంచి 79.29ఎకరాలు, ఖాజీపేటలో 195 మంది రైతుల నుంచి 152.38 ఎకరాలు, కౌడిపల్లి మండలంలో వెంకటాపూర్(ఆర్) గ్రామంలో 120 మంది రైతుల నుంచి 50.06ఎకరాల భూమి కాళేశ్వరం ప్రాజెక్టు కాలువ నిర్మాణం కోసం సేకరించినట్లు ఆర్డీవో తెలిపారు. ఇందుకు సంబంధించి రైతులకు ఇచ్చే పరిహారంతో పాటు ఇతర అభ్యంతరాలుంటే ప్రజాభిప్రాయ సేకరణలో అధికారుల దృష్టికి తేవాలని ఆర్డీవో సూచించారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఆర్డీవో వెంటేశ్వర్లు

రైతులకు న్యాయం చేయాలి

కాళేశ్వరం ప్రాజెక్టు కోసం భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నుంచి మరింత సహాయం అందే విధంగా ప్రజాభిప్రాయ సేకరణలో డిమాండ్ చేస్తామని డీసీసీ అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు కాలువ నిర్మాణం కోసం భూసేకరణపై ఈ నెల 24వ తేదీన మెదక్‌లో ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి కాంగ్రెస్ తరుపున హాజరవుతామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ఇస్తున్న పరిహారంతో పూర్తిగా న్యాయం జరగడం లేదన్నారు. ఎకరాకు పదిలక్షలకు పైగా ఇవ్వాలని తాము మొదటి నుంచి డిమాండ్ చేస్తున్నామన్నారు. భూములు కోల్పోతున్న రైతు కుటుంబాలకు డబుల్‌బెడ్రూం ఇళ్లు నిర్మించాలని, ఇంటిలో నిరుద్యోగికి ఉపాధి అవకాశాలు కల్పించాలని తదితర డిమాండ్లు ఈ ప్రజాభిప్రాయ సేకరణలో అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆంజనేయులుగౌడ్ తెలిపారు.

విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

● ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కొల్చారం: విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్దపీఠ వేస్తున్నట్లు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన కొల్చారంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు పరుస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తన సొంత నిధులతో ఫర్నిచర్ అందజేస్తానని వారికిహామీ ఇచ్చారు. అనంతరం ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం క్లాసులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డి.చంద్రాగౌడ్, టీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు శేఖర్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు యాదాగౌడ్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేమారెడ్డి, బాగారెడ్డి, మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు దుర్గేశ్, రాజాగౌడ్, నాయకులు పాల్గొన్నారు.



మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

వైకుంఠధామానికి 10లక్షలు మంజూరు

కౌడిపల్లి: మండలంలోని మహ్మద్‌నగర్‌లో రూ.10లక్షలతో వైకుంఠధామం నిర్మాణం పనులను ప్రారంభించారు. బుధవారం గ్రామ సర్పంచ్ దివ్యమహిపాల్‌రెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ, కార్యదర్శి నరేశ్‌కుమార్ తదితరులు 10లక్షల రూపాయలతో చేపట్టిన వైకుంఠదామం పనుల్లో భాగంగా సోలార్ లైట్లు, వాటర్ ట్యాంక్‌ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉంటుందని ఎంపీడీవో సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు గోపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, భిక్షపతి, అనిల్, వార్డు సభ్యులు తదితరులున్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణి

నర్సాపూర్‌రూరల్: మండలంలోని నాగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం డబ్ల్యూవీఎస్ సంస్థ సభ్యులు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. పదో తరగతి తర్వాత ఉపాధి అవకాశాలు మెండుగా ఉండే ఉన్నత విద్య కోర్సులపై వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యాయులు చరణ్‌నాయక్, విజయకుమార్, శ్రీనివాస్, కిరణ్‌కుమార్, అమృత, రామస్వామి, నీలావతి, సంస్థ ప్రతినిధులు రామాకుమార్, శివ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామసంఘాల ప్రతినిధులతో సమావేశం

నర్సాపూర్‌రూరల్: నర్సాపూర్ ఐకేపీ క్లస్టర్ పరిధిలోని గ్రామ సంఘాలకు బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల పనితీరుపై సమీక్షించి గ్రేడింగ్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి జోనల్ మేనేజర్ సంజీవరెడ్డి, ప్రతినిధులు సుమిత్ర, అనంతకిషోర్, ఏరియా కోఆర్డినేటర్ మల్లేశ్, స్త్రీనిధి మేనేజర్లు వరలక్ష్మి, శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఎంలు మార్గం, గౌరీశంకర్, సంగమేశ్వర్,సుసిల్వ, అనంతయ్య, శ్రీనివాస్‌తదితరులున్నారు.

అహ్మాద్‌నగర్‌ను సందర్శించిన నెదర్లాండ్ దేశస్థులు

నర్సాపూర్: మండలంలోని అహ్మాద్‌నగర్ గ్రామాన్ని బుధవారం నెదర్లాండ్‌కు చెందిన విద్యావేత్తలు సందర్శించారు. నెదర్లాండ్‌కు చెందిన ఫన్ని, హంక్ గ్రామంలో నిర్మిస్తున్న మరుగుదొడ్లు, పారిశుధ్య పనుల తీరును పరిశీలించారు. గ్రామస్థులతో సమావేశం నిర్వహించి బాలికల చదువుతో పాటు ఇతర సామాజిక అంశాలను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి పృథ్వీరాజ్ తదితరులున్నారు.

'ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఉండాలి'

శివ్వంపేట: ప్రతి ఇంటింటికి తప్పనిసరిగా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని తహసీల్దార్ యునూస్ అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపేట్‌లో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మరుగుదొడ్లను నిర్మించుకోవాలని, ప్రభుత్వం మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి 12వేలు ఇస్తుందని, మరుగుదొడ్లు వందశాతం పూర్తయ్యేవిధంగా సహకరించాలన్నారు. అదేవిధంగా మరుగుదొడ్లు లేని వారికి ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పనసారెడ్డి, కార్యదర్శి సాయిప్రసాద్, వీఆర్వో డాఖయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్‌లో మరుగుదొడ్లపై సమీక్ష సమావేశం

చిలప్‌చెడ్: మండల కేంద్రమైన చిలప్‌చెడ్‌లో హరితహారం, మరుగుదొడ్లపై బుధవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తహసీల్దార్ సాదత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణం కార్యక్రమంలో భాగంగా చిలప్‌చెడ్‌లో 236 మరుగుదొడ్ల నిర్మించాల్సి ఉండగా, 120 ప్రారంభానికి నోచుకోలేదన్నారు. కావున గ్రామస్థులందరు మరుగుదొడ్లు తప్పకుండా నిర్మించుకోవాలని, లేనిఎడల వారి రేషన్ సరుకులు, ప్రభుత్వ పథకాలు నిలిపి వేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లలితధర్మారెడ్డి, వీఆర్వోలు సంగయ్య, ఎల్లయ్య, సంజీవులు, ఉస్మాన్‌ఆలీ, సర్పంచ్ లక్ష్మి, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

ఫైజాబాద్‌లో రెవెన్యూ రికార్డుల సవరణ

చిలప్‌చెడ్: మండలంలోని ఫైజాబాద్ గ్రామంలో రెవెన్యూ రికార్డుల సవరణ కార్యక్రమం కొనసాగుతున్నట్లు తహసీల్దార్ సాదత్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రైతుల పట్టా పాస్ పుస్తకాలలో ఉన్న అవకతవకలు, పొరపాట్లను సవరించాలని, చనిపోయిన వారి పేర్లను వారి వారసత్వంపై నమోదు చేస్తున్నామన్నారు. భూములకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలని గ్రామస్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు, వీఆర్వో సంజీవులు, కార్యదర్శి నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లిలో

కౌడిపల్లి: భూ సమస్యల పరిష్కారానికి సమగ్ర సర్వేలు దోహదం చేస్తాయని ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీశైలం తెలిపారు. బుధవారం మండలంలోని సలావత్‌పూర్ గ్రామ పంచాయతీలో ఆ గ్రామానికి సంబంధించిన పహాణీ రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ మిగులు భూముల సమగ్ర వివరాలు, అసైన్డ్ పట్టాలు పొందిన లబ్ధిదారుల జాబితాను సేకరించారు. పట్టాదారు పాస్ పుస్తకాల్లో మార్పులు, సర్వే నెంబర్లు, భూముల సాగు వివరాలు వంటి అంశాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ రికార్డుల్లో చేయాల్సిన మార్పులు, చేర్పులను సమగ్ర సర్వేలో అధికారులు గుర్తిస్తారని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు మండలంలోని 17పంచాయతీల్లో 70శాతం సమగ్ర సర్వే పూర్తయిందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వో ప్రదీప్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

'అన్ని రంగాలలో ముదిరాజ్‌లు సత్తా చాటాలి'

కౌడిపల్లి: ఐక్యంగా ఉండి రాబోయే రోజుల్లో రాజకీయాల్లో అత్యధిక స్థానాలు(అసెంబ్లీ) గెలుపొంది ముదిరాజ్‌లు సత్తా చాటాలని ఆ సంఘం నాయకలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని లక్ష్మీనర్సింహా ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ముదిరాజ్‌ల మహాసభ నిర్వహించారు. సంఘం మండలాధ్యక్షుడు మాటూరి శాఖయ్య అధ్యక్షతన ముఖ్య అతిథిగా నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు దిగంబర్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కృష్ణారావు, మత్స్యకారుల జిల్లా అధ్యక్షుడు నర్సింలు, జిల్లా సంఘం అధ్యక్షురాలు నిర్మలాదేవి, ప్రజాప్రతినిధులు బెస్త లక్ష్మణ్, రమణారావు, బోయిని వీరయ్య తదితరులు సభనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్రం జనాభాలో 60శాతం ఉన్న ముదిరాజ్‌లు అగ్రవర్ణాల చేతిలో అణచివేతకు గురవుతున్నారన్నారు. ముదిరాజ్‌లు సమాజంలో ప్రత్యేక ముద్ర వేసుకోవాలన్నారు. తెలంగాణలో 119 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఒకే ఒక్కడు ముదిరాజ్ ఎమ్మెల్యే కావడం చూస్తే ఆ సంఘం ఏస్థాయిలో అణచివేతకు గురవుతుందో ఊహించవచ్చునని వివిధ పార్టీల వైఖరి పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకు ముందు కౌడిపల్లిలో ప్రధాన రహదారిపై రెండు కిలోమీటర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధుడు మల్లయ్య, మండలాధ్యక్షుడు మాటూరి శాఖయ్య, పట్టణ అధ్యక్షుడు భుజరంపేట్ మల్లేశం, నాయకులు నరహరి, తీగలఅంజమ్మ, చెల్లమల్లేశం, శేఖర్, చెన్నయ్య, చింతల కిష్టయ్య, జెజ్జరి వెంకయ్య, శివరాజ్, రాములు, సత్తయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ


చిలప్‌చెడ్: మండలంలోని ఉపాధ్యాయ సంఘాల నాయకులు టీజేఏసీ ఆధ్వర్యంలో బుధవారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి సామూహిక సెలవు కోసం సంతకాల సేకరణ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా టీజేఏసీ నాయకులు మాట్లాడుతూ సెప్టెంబరు 1న జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, పీఆర్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్, టీఎస్‌టీఎఫ్, పీఆర్‌టీయూ, టీఆర్‌టీయూటీఎస్, పీటీయూ, పీటీయూఎఫ్, ఎస్‌టీయూ మండలాధ్యక్షులు రమేశ్, వీరేశ్‌గౌడ్, దుర్గాప్రసాద్, మోహన్, ఉదయ్, నరేశ్, టీజేఏసీ సభ్యులు శ్రీనివాస్, శివశంకర్, అశోక్, నవీన్, సంతోష్, గుర్వినాయుడు, సత్యవతి, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

❖ ఆంధ్రజ్యోతికి ఫోన్ చేయండి

◆ ప్రకటనలు ఇచ్చేందుకు.. 9703618706

◆ దినపత్రిక చందాదారుడిగా చేరేందుకు.. 8121626268

◆ మీ ప్రాంత సమస్యలను మాకు చెప్పేందుకు.. 9440448764



వెంకటేశ్వర టాకీస్

లై

మొక్కలను నాటి, ట్రీగార్డుల ఏర్పాటు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

తూప్రాన్: పట్టణంలో వృథాగా వదిలేసిన మొక్కలను నాటి ట్రీగార్డులు ఏర్పాటు చేశారు. తూప్రాన్‌లో ఆగస్టు 15న ఎవెన్యూ ప్లాంటేన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గుంతలు తీసి మొక్కలను నాటకుండా వృథాగా వదిలేశారు. ఈ విషయంపై 'ఆంధ్రజ్యోతి' ఈనెల 22న 'హరితం..నిర్లక్ష్యం' అనే కథనం ప్రచురించింది. వెంటనే స్పందించిన అధికారులు వృథాగా వదిలేసిన మొక్కలను వెంటనే నాటి ట్రీగార్డులు ఏర్పాటు చేశారు.



నాటిన మొక్కలకు ఏర్పాటు చేసిన ట్రీగార్డుల

వివాహానికి హాజరైన ఎమ్మెల్యే

వెల్దుర్తి: మండలంలోని కుకునూర్ గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్ నాయకుడు సీతారాం కుమారుడు ఎలిశ్య, మౌనికల వివాహం బుధవారం వెల్దుర్తిలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించగా నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చందాగౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకల్లో డీసీసీబీ వైస్ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, రమేశ్‌గౌడ్‌తో పాటు టీఆర్‌ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

రెవెన్యూ రికార్డులను పరిశీలించిన ఆర్డీవో

చేగుంట: నార్సింగి మండల తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను తూప్రాన్ ఆర్డీవో ఓజె మధు బుధవారం పరిశీలించారు. నూతనంగా ఏర్పడిన నార్సింగి మండలంలోని పలు గ్రామాలకు చెందిన రెవెన్యూ రికార్డులు ఏ మేరకు సరిగా ఉన్నాయో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ రికార్డుల్లో ఎలాంటి తప్పులు జరగకుండా చూడాలని సూచించారు. ఈ రికార్డుల పరిశీలన కార్యక్రమంలో నార్సింగి తహసీల్దార్ కృష్ణవేణి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ రోడ్డును పట్టించుకోండి సారూ..

నార్సింగి (చేగుంట): మండల కేంద్రమైన నార్సింగి నుంచి మిర్జాపల్లికి వెళ్లే రోడ్డును పట్టించుకోవాలంటూ ప్రజలు కోరుతున్నారు. రెండు నియోజకవర్గాలకు సంబంధించిన నార్సింగి మిర్జాపల్లి రోడ్డు బురదమయమైందని ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే రోడ్డును బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



బురదమయమైన మిర్జాపల్లి రోడ్డు

27న 'దివ్యాంగుల హక్కుల' మహాసభ

చేగుంట: దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలని మెదక్ జిల్లా శాఖ అధ్యక్షుడు సీహెచ్ ముత్యాలు కోరారు. ఈనెల 27 నుంచి 29 వరకు సంగారెడ్డి పట్టణంలో రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలకు అన్ని జిల్లాల నుంచి వెయ్యి మంది దివ్యాంగుల ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఆగస్టు 27న దివ్యాంగులతో ప్రదర్శన, బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా 10లక్షల 45వేల మంది దివ్యాంగులున్నారని, వారందరి సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్నట్లు వెల్లడించారు. సంగారెడ్డిలో జరిగే ద్వితీయ మహాసభలను దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్‌జిల్లా ఎన్‌పీఆర్డీ కార్యదర్శి కవిత, మండలశాఖ అధ్యక్షుడు కె.చంద్రం, కార్యదర్శి హేమలత, రఘుపతి, పోచయ్య పాల్గొన్నారు.

తూప్రాన్ డివిజన్ ఏఐబీఈఎస్ఎస్

అధ్యక్షుడిగా డా. చక్రుసింగ్

తూప్రాన్: ఆల్ ఇండియా బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘ్ తూప్రాన్ డివిజన్ అధ్యక్షుడిగా డా.కె.చక్రుసింగ్‌ను ఎన్నుకున్నారు. బుధవారం తూప్రాన్ అతిథి గృహంలో జిల్లా కోకన్వీనర్ సామ్యానాయక్ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అసోసియేట్ అధ్యక్షుడిగా రాథోడ్ శంకర్‌సింగ్, జి.పెంట్యానాయక్, ప్రధానకార్యదర్శిగా ఎన్.గణేష్‌బాబు, కార్యదర్శులుగా డి.చందర్, పి.సురేష్, మహిళాకార్యదర్శిగా ఎం.లలిత, కోశాధికారిగా ఎన్.ఆనంద్, ప్రచారకార్యదర్శిగా బి.వనిత, గౌరవాధ్యక్షుడిగా ఎం.లింగ్యానాయక్‌ను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఎం.చంద్రం వ్యవహరించారు.

మొదలైన వినాయక చవితి సందడి

చేగుంట: వినాయక చవితి పండగకు అప్పుడే సందడి మొదలయింది. ఈనెల 25వ తేదీ శుక్రవారం నిర్వహించనున్న వినాయక చవితి పండగ కోసం మండపాల ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. మండపాలలో ఏర్పాటు చేసే భారీ వినాయక విగ్రహాలు ఇప్పటికే విక్రయాలు ప్రారంభించారు. ఇళ్లలో పూజించే వినాయక విగ్రహాలను కూడా దుకాణా దారులు ప్రత్యేక స్టాళ్లలో అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. మండపాల అలంకరణకు పూలదండలు, రంగురంగుల చంకీలు తదితర సామగ్రి అమ్మకానికి సిద్ధం చేశారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అమ్మకాలు బాగా జరుగుతాయని వ్యాపారస్తులు ఆశతో ఉన్నారు. పలు మండాలాల్లో అనేక కులసంఘాలతో పాటు యువజన సంఘాలు కూడా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడానికి సమాయత్తమయ్యారు. ఈ మేరకు చందాల వసూళ్ల కార్యక్రమం కూడా చురుగ్గా సాగుతోంది. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని, పోలీసుల సహకారించాలని చేగుంట ఎస్‌ఐ సత్యనారాయణ, నార్సింగి ఎస్‌ఐ రాజేష్ వినాయక మండప నిర్వాహకులకు తెలియజేశారు.



చేగుంటలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న చిన్న వినాయకులు, మండపాల అలంకరణ సామగ్రి

హరితహారం నిర్దేశిత లక్ష్యం పూర్తి చేయాలి

- సమీక్షలో ఎంపీడీవో శ్రీనివాస్‌రావు

తూప్రాన్: కలెక్టర్ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తూప్రాన్ ఎంపీడీవో చెన్నమనేని శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. ఈనెలాఖరుకు తూప్రాన్, మనోహరాబాద్‌లో రెండు లక్షల మొక్కలను నాటాలన్నారు. బుధవారం తూప్రాన్ మండల పరిషత్ కార్యాలయంలో తూప్రాన్, మనోహరాబాద్ మండలాల హరితహారంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ, ఇప్పటికే 2.90లక్షల మొక్కలను నాటడం పూర్తయ్యిందని, గ్రామాల్లో 40వేల మొక్కలను నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతి మండలంలో లక్ష మొక్కల టార్గెట్ నిర్ణయించారని, ఆ టార్గెట్ పూర్తి చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఇప్పటికే రంగాయపల్లి శివారులో 50వేల మొక్కల హరితవనాలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆటవీశాఖ రేంజ్ అధికారి చంద్రశేఖర్, ఈవోపీఆర్డీ రాఘవరావు, ఈజీఎస్ ఏపీవో అనిల్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రావు



పెద్దశివనూర్‌లో మొక్కను నాటుతున్న ఏపీడీ వసంతసుగుణ

చేగుంటలో

చేగుంట: మూడో విడత హరితహారంలో గ్రామాలకు ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేయాలని ఉపాధి హామీ ఏపీడీ వసంత సుగుణ తెలిపారు. మండలంలోని పెద్దశివనూర్ గ్రామంలో బుధవారం ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలను నాటారు. జిల్లా కలెక్టర్ ప్రతి గ్రామానికి మొక్కలను నాటే టార్గెట్‌ను ఇవ్వడం జరిగిందని, ఉపాధిహామీ సిబ్బంది ఈ టార్గెట్‌ను పూర్తి చేయాలన్నారు. మొక్కలను నాటే కార్యక్రమంలో చేగుంట ముందు వరుసలో ఉందని, సెప్టెంబర్ 15 నాటికల్లా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దశివనూర్ సర్పంచ్ లంబాడి రాంచంద్రం, ఉప సర్పంచ్ గుడిసందుల రాంచందర్, ఏపీవో ఆదినారాయణ, ఫనిందర్‌తో పాటు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

వందశాతం మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

- ఎంపీడీవో అనిల్‌కుమార్

చేగుంట: వందశాతం మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎంపీడీవో అనిల్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని పొలంపల్లి గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై బుధవారం గ్రామసభ నిర్వహించి ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహకాలపై అవగాహన కల్పించారు. గ్రామసభలో పారిశుధ్యం కుంటుపడిందని, అనేక వీధులు అపరిశుభ్రంగా ఉన్నాయని, మురుగు కాలువలు తీసేవారు లేక దోమలు స్వైర విహారం చేస్తున్నాయని గ్రామస్థులు అధికారులకు తెలియజేశారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంతో గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని, వందశాతం మరుగుదొడ్లు నిర్మించుకున్న గ్రామానికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందజేస్తుందని ఎంపీడీవో తెలిపారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి ప్రభుత్వం నుంచి వచ్చిన చెక్కులను అందజేశారు. ఈ గ్రామసభలో ఎంపీడీవోతో పాటు ఈవోపీఆర్డీ ఉమాదేవి, పంచాయతీ కార్యదర్శి పద్మావతి, ఉపాధిహామీ సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



పొలంపల్లిలో గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో అనిల్‌కుమార్

కాళ్లకల్‌లో బాబా రాందేవ్ జయంతి

మనోహరాబాద్(తూప్రాన్): మనోహరాబాద్ మండలం కాళ్లకల్‌లో బుధవారం మార్వాడీలు బాబా రాందేవ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కాళ్లకల్‌లో నివాసముండే రాజస్థాని మార్వాడీలు బుధవారం బాబా రాందేవ్‌జీ విగ్రహాన్ని, జెండాను ఊరేగించారు. ఊరేగింపులో మహిళలు, పురుషులు సాంప్రదాయ నృత్యాలు చేశారు. బాబా రాందేవ్‌జీ జయంతి నిర్వహించిన రాజస్థానీయులు ఆ రాష్ట్రంలో నిర్వహించే ఉత్సవాలకు వెళ్లనున్నారు.

నార్సింగి వ్యవసాయాధికారిగా యాదగిరి

నార్సింగి(చేగుంట): నార్సింగి మండల వ్యవసాయాధికారిగా యం.యాదగిరి బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. నార్సింగి మండలం ఏర్పాటు అయిన నాటి నుంచి రెగ్యులర్ అధికారి లేకపోవడంతో చేగుంట వ్యవసాయ అధికారిణి చైతన్య ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహించారు. కొల్చారం వ్యవసాయాధికారి యాదగిరిని నార్సింగి మండల వ్యవసాయాధికారిగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువరించగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి సహకరిస్తానని తెలిపారు.

ఎమ్మార్పీఎస్, ఎంవైఎస్ కమిటీల ఎన్నిక

తూప్రాన్: మండలంలోని యావాపూర్ ఎమ్మార్పీఎస్, మాదిగ యువసేన (ఎంవైఎస్) కమిటీ ఎన్నికలను బుధవారం నిర్వహించారు. యావాపూర్ ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడిగా చెట్లపల్లి బుగ్గస్వామి, ఉపాధ్యక్షులుగా లింగోల్ల నాగరాజు, రామని నవీన్, ప్రధానకార్యదర్శిగా రామని శ్రీకాంత్, కార్యదర్శులుగా ధర్మారం యాదగిరి, ఎస్. సత్యనారాయణ, కోశాధికారిగా చెట్లపల్లి నర్సింలు ఎన్నికయ్యారు. ఎంవైఎస్ కమిటీ అధ్యక్షుడిగా బక్కని వెంకటేశ్, ఉపాధ్యక్షులుగా లింగోల్ల నర్సింగ్‌రావు, రామని నాగరాజు, ప్రధానకార్యదర్శిగా లింగోల్లమహేష్, కార్యదర్శులుగా రామని స్వామి, బక్కని గిరి, కోశాధికారిగా రామని చిన్నస్వామిని ఎన్నుకున్నట్లు సీనియర్ నాయకుడు గజ్జెల రాములు తెలిపారు.

విశ్వబ్రాహ్మణ సంఘం

ఇమాంపూర్ కమిటీ ఏర్పాటు

తూప్రాన్‌రూరల్: మండలంలోని ఇమాంపూర్‌లో విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామ కమిటీని నియమించినట్లు మండల కమిటీ అధ్యక్షుడు కమ్మరి సత్యనారాయణ తెలిపారు. అధ్యక్షుడుగా కమ్మరి భిక్షపతిచారి, ఉపాధ్యక్షుడిగా వడ్ల శ్రీనివాస్‌చారి, ప్రధానకార్యదర్శిగా కమ్మరి నరహరిచారి, సహాయకార్యదర్శిగా కమ్మరి అశోక్‌చారి, కోశాదికారిగా వడ్లక్రిష్ణచారి, ప్రధాన సలహాదారులుగా కమ్మరి రంగయ్యచారి, వడ్ల కిష్టయ్యచారితో పాటు 10మంది కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నట్లు సత్యనారాయణ తెలిపారు.

మట్టి ప్రతిమలతో పలు పాఠశాలల విద్యార్థులు


చేగుంట మండలం వడియారం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు


సంగారెడ్డిలోని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల విద్యార్థులు


సిద్దిపేట మండలం నాంచారుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో..


మట్టి ప్రతిమలతో నాంచారుపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థినులు


మట్టి విగ్రహాలతో హుస్నాబాద్‌లోని సీవీ రామన్ పాఠశాల విద్యార్థులు

వినాయక చవితి సమీపించింది. వాడవాడలా విఘ్నేశ్వరుడి ప్రతిమలు కొలువుదీరనున్నాయి. కానీ చాలా చోట్ల ప్లాస్టర్ ఆఫ్ పారిస్, పలు రసాయనాలతో తయారైన విగ్రహాలనే ఏర్పాటు చేస్తున్నారు. మట్టి గణపతికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. సమస్త జీవకోటికి ప్రాణాధారమైన నీరు, గాలి, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిదీ. పెద్దపెద్ద విగ్రహాల తయారీకి భారీగా కెమికల్స్ వాడడం వల్ల వాటిని నిమజ్జనం చేశాక ఇబ్బందులుపడాల్సి వస్తోంది. నీరు మొత్తం కలుషితం అవుతుంది. అదే నీటిని వినియోగించడం వల్ల రోగాల బారిన పడాల్సి వస్తుంది. పూర్వం గణేశుడి విగ్రహాన్ని తయారుచేసేందుకు చెరువులు, కుంటల నుంచి మట్టి సేకరించేవారు. దీంతో మనకు తెలియకుండానే వాటి పూడిక పనులు సాగేవి. అలాగే వినాయకుడు పుట్టింది పార్వతీదేవి మేని నలుగు నుంచే కాబట్టి ఏకదంతుడిని మట్టితోనే తయారుచేసి పూజిస్తేనే తగిన ప్రతిఫలం వస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి.


చేగుంట మండలం వడియారం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు తయారు చేసిన మట్టి వినాయకుడి విగ్రహాలు

మట్టి గణపతి..

ప్రకృతి బహుమతి

- పర్యావరణ పరిరక్షణకు ఎకో ప్రతిమలే మేలు
- ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణనాథులతో వాతావరణ కాలుష్యం
- రసాయనాలతో తయారైన విగ్రహాలను తగ్గించాల్సిందే
- ప్రజల్లో ఇప్పుడిప్పుడే కలుగుతున్న చైతన్యం
- పలు పాఠశాలల్లో మట్టి విగ్రహాల తయారీ
- పర్యావరణహితం కోరుతున్న జనం

మెదక్ అర్బన్: విఘ్నాలు తొలగించి సకల శుభాలు కలిగించే ఆది దేవుడు వినాయకుడు. భాద్రపద శుద్ధి చవితి నాడు వినాయక చవితి నిర్వహించుకుంటారు. కానీ వినాయక ఉత్సవాల్లో కొన్ని సూచనలు పాటిస్తే పండుగను పర్యావరణహితంగా నిర్వహించుకోవచ్చు. చాలామంది నిర్వాహకులు మండపాల వద్ద పెద్ద మైకులు పెట్టి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం హోదాగా భావిస్తారు. ఇలా చేయొద్దు. దీని వల్ల ధ్వని కాలుష్యం పెరుగుతుంది. రసాయన పదార్థాలతో తయారు చేసిన పెద్ద విగ్రహాల కంటే నల్ల రేగడితో తయారు చేసిన చిన్న గణపతులే మహా శ్రేష్ఠం. ప్రకృతి సహజ సిద్ధమైన మామిడి, అరటి, కొబ్బరి ఆకులు, పూలతో మండపాలను ముస్తాబు చేస్తే మరీ మంచిది. ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ (పీఓపీ) విగ్రహాల వల్ల మానవ మనుగడకే ముప్పు వాటిల్లుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వంతో పాటు పర్యావరణ ప్రేమికులు మట్టి విగ్రహాలపై అవగాహన కల్పిస్తున్నారు. మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించాలని విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ప్రచారంతో పాటు ఉచితంగా విగ్రహాలను అందజేస్తున్నారు.

యువతతోనే మార్పు

పీఓపీ విగ్రహాల విషయంలో యువత తమ పరిధిలో ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలి. వీటి వల్ల కలిగే నష్టాన్ని వివరించాలి. మట్టి ప్రతిమలు పెట్టేలా ప్రోత్సహించాలి. మండపాల్లో ప్లాస్టిక్ సంచులకు బదులుగా గుడ్డ సంచులు, తట్టు సంచులను వాడాలని, ప్రసాదాన్ని ఆకుదొప్పల్లో, పేపర్ ప్లేట్లలో, విస్తర్లలో అందించాలని, స్టీల్, పేపర్ గ్లాసులు వాడాలని సూచించాలి.

ఇలా తయారు చేస్తే మంచిది

మట్టి విగ్రహాల తయారీకి చెరువు మట్టి, వరి గడ్డి, వెదురు బొంగులు, జనపనార, ఉనుక, సర్వి కట్టెలు, వాటర్ కలర్లు వినియోగించాలి. చెరువు మట్టిని సేకరించి, అందులో రాళ్లు లేకుండా చేసి మెత్తని మట్టిని తీస్తారు. వరిగడ్డి, వెదురు బొంగులు, పీచు, ఉనుక, జనప నారతో కావాల్సిన ఆకృతులను (ఫ్రేమ్) తయారు చేసి అనంతరం మెత్తని మట్టిని ఆ బొమ్మ చుట్టూ అతికిస్తూ అందమైన విగ్రహాలుగా మలచవచ్చు.ఇలా తయారుచేసిన ప్రతిమలను నిమజ్జనం చేస్తే మట్టి కరిగి పోవడంతో పాటు గడ్డి, ఉనుక, జనుప నారు కుళ్లిపోతాయి. వెదురు బొంగులు నీటిపై తేలి దరికి వస్తాయి.

పీఓపీతో చాలా ముప్పు

పీఓపీ(ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్) పర్యావరణ కాల్యుష్యాన్ని పెంచే ఓ కారకం. జిప్సమ్‌ను 300 డిగ్రీల ఫారన్ హీట్ ఉష్ణోగ్రత వద్ద వేడి చేసినప్పుడు ఇది తయారవుతుంది. దీన్ని నిర్మాణ రంగంలో వాడతారు. ఎముకలు విరిగినప్పుడు, ఉపరితల కవచంగానూ ఉపయోగిస్తారు. కానీ పీఓపీతో పాటు సల్ఫర్, జిప్సమ్, పాస్పరస్ మెగ్నీషియంలాంటి మూలకాలతో తయారైన విగ్రహాల వల్ల పర్యావరణానికి పెనుముప్పు వాటిల్లుతుంది. వాటిని నిమజ్జనం చేసినప్పుడు సల్ఫేట్, క్రోమియం, అయోడైడ్, అల్యూమినియం, బ్రోమైడ్, లెడ్ అక్సైడ్, మెర్క్యూరీ సల్ఫేట్, వైట్ స్పిరిట్, ఈస్ట్ థిన్నర్, వార్నిస్, అల్యూమినియం తదితర లోహాలు నీటిలో కలుస్తాయి. ఒక్కసారిగా వందలాది విగ్రహాలను నీటిలో వేస్తే ఆమ్లతత్వం పెరిగి జలచరాలన్నీ చనిపోయే ప్రమాదం ఉంది. ఈ నీటిని తాగడం వల్ల శ్వాస, నరాలు, చర్మ, కిడ్నీ సంబంధిత వ్యాధులు వచ్చే ముప్పు ఉంటుంది.

సంరక్షిస్తేనే మనుగడ

పల్లెలకు ప్రాణాధారమైన చెరువులు రక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం ప్రతీ ఒక్కరిలోనూ చైతన్యం రావాలి. సహజ రంగులు, మట్టితో తయారు చేసిన ప్రతిమలను ప్రతిష్ఠించాలి. అప్పుడు మానవాళికి మనుగడగా ఉంటుంది. దీనిపై స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ ప్రేమికులు అవగాహన కల్పిస్తూ, కొందరు విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.

మట్టి విగ్రహాలనే కొలుద్దాం

'మట్టి గణపతులే ముద్దు అని నాలుగు సంవత్సరాల నుంచి ఏటా మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా అందజేస్తున్నాం. మట్టి విగ్రహాలపై ప్రచారం చేస్తూ అవగాహన కల్పిస్తున్నాం. మట్టితో చేసిన వినాయకులను పూజిస్తే మనకు శ్రేయస్కరం. పీఓపీ వినాయకుడిని ప్రతిష్ఠించడం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు తెలియజేస్తున్నాం.' అని ద్వారకా చారిటబుల్ సొసైటీ చైర్మన్ బాలకృష్ణ, సిద్దార్థ విద్యా సంస్థల చైర్మన్ శ్రీనివాస్‌చౌదరి పేర్కొన్నారు.


మెదక్‌లో ఏర్పాటైన మట్టి వినాయకుడు

విద్యాసంస్థల్లో మట్టి వినాయకుడి తయారీ

చేగుంట: మండల పరిధిలోని వడియారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులంతా మట్టి వినాయకులను తయారు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ, ఆర్ట్ టీచర్ శ్రీనివాస్, పీఈటీ అల్లి నరేశ్ పాల్గొన్నారు.

రామచంద్రాపురం: రామచంద్రాపురం కార్పొరేటర్ అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలోని వార్డు కార్యాలయంలో సుమారు రెండు వందల మందికి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. టీఆర్ఎస్ నాయకులు పరమేష్‌యాదవ్, నవీన్, శ్రీపతిరవీందర్ పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్: పట్టణంలోని సీవీ రామన్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు మట్టితో తయారు చేసిన విగ్రహాలతో నాగారం రోడ్డులో ప్రచారం చేపట్టారు.

సంగారెడ్డి అర్బన్ : సంగారెడ్డిలోని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల విద్యార్థులు మట్టి విగ్రహాలను తయారు చేశారు. హెచ్ఎం శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

పటాన్‌చెరు: పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థులు మట్టి విగ్రహాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు అమీన్‌పూర్ పోలీసు స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల వాడకంపై కళాశాలలో అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, కళాశాల ఉపన్యాసకులు, ఎపీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

సిద్దిపేట రూరల్ : సిద్దిపేట మండలం నాంచారుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు మట్టి విగ్రహలను తయారుచేశారు. హెచ్ఎం రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రవి, మల్లిఖార్జున్‌రెడ్డి, బాల్‌రాజు, రాజ్‌మహ్మద్ , కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట కల్చరల్ : సిద్దిపేటలోని గౌతమ్ పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాల తయారీ విధానంపై మట్టి వినాయక తయారీదారులు శాకం గారి రత్నమ్మ ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించారు. హెచ్ఎం విద్యాసాగర్ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మిరుదొడ్డి: మండలంలోని భూంపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు మట్టివినాయకులను తయారీపై అవగాహన కల్పించారు. ఇంచార్జీ ప్రధానోపాధ్యాయుడు నారాయణ, ఉపాధ్యాయులు జనార్దన్‌రెడ్డి, జయప్రకాష్‌రెడ్డి, సురేశ్, గిరేందర్, భూపాల్, సత్యనారాయణ, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.




మట్టిని పిసుకుతున్న చేగుంట మండలం వడియారం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు, వడియారం విద్యార్థులు రూపొందించిన మట్టి ప్రతిమ, సిద్దిపేటలోని గౌతమ్ పాఠశాలలో తయారీ


మెదక్‌లో మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్న ద్వారకా చారిటబుల్ సొసైటీ చైర్మన్ బాలకృష్ణ


రామచంద్రాపురంలో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్


పటాన్‌చెరు పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న డిగ్రీకళాశాల విదార్థినులు



నారాయణఖేడ్ వనిత వాసవీక్లబ్ ఆధ్వర్యంలో మట్టి ప్రతిమల పంపిణి



మెదక్‌లో సిద్దార్థ్ విద్యా సంస్థల చైర్మన్ శ్రీనివాస్‌చౌదరి ఆధ్వర్యంలో పంపిణీ..


మిరుదొడ్డి మండలం భూంపల్లి జడ్పీహెచ్ఎస్‌లో మట్టి విగ్రహంతో విద్యార్థులు, టీచర్లు

'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017'విజేత?

1. **2017కి గాను 'మాలతి చందూర్' సాహిత్య పురస్కారానికి ఎంపికైనది?**
ఎ) రంగనాయకమ్మ బి) కనపర్తి వరలక్ష్మి
సి) శివరాజు సుబ్బలక్ష్మి
డి) యద్దనపూడి సులోచనరాణి

2. **కమ్యూనికేషన్ రంగంలో విశిష్ఠ సేవలందించినందుకు 'మార్కోని సొసైటీ జీవన సాఫల్య పురస్కారం-2017'కి ఎంపికైన ఇండో అమెరికన్?**
ఎ) థామస్ కైలత్ బి) శంకర్ సుబ్రమణ్యం
సి) వెంకట్రామన్ రామకృష్ణన్
డి) పురుషోత్తందాస్ మహర్

3. **ఎకనమిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ 140 దేశాలపై నిర్వహించిన సర్వేలో 2017కిగాను అత్యంత నివాసయోగ్య నగరంగా తొలిస్థానంలో నిలిచింది?**
ఎ) వాంకోవర్(కెనడా) బి) గ్జిమాసున్(చైనా)
సి) వియన్నా(ఆస్ట్రియా) డి) మెల్‌బోర్న్(ఆస్ట్రేలియా)

4. **షాంఘై ర్యాంకింగ్ కన్సల్టెన్సీ 2017కిగాను ప్రకటించిన 'అకడమిక్ ర్యాంకింగ్స్ ఆఫ్ వరల్డ్ యూనివర్సిటీ' నివేదికలో తొలిస్థానం పొందింది?**
ఎ) హార్వర్డ్ యూనివర్సిటీ(అమెరికా)
బి) సింగువా యూనివర్సిటీ(చైనా)
సి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా)
డి) టోక్యో యూనివర్సిటీ(జపాన్)

5. **2017 ఆగస్టు 17న రక్షణ శాఖ రూ.4168 కోట్లతో ఆరు అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. వీటి తయారీ సంస్థ బోయింగ్ ఏ దేశానికి చెందింది?**
ఎ) ఇటలీ బి) జర్మనీ సి) అమెరికా డి) ఫ్రాన్స్

6. **'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017' పురుషుల సింగల్స్ విజేత?**
ఎ) పీటర్ గ్రేడ్(డెన్మార్క్) బి) లక్ష్యసేన్(ఇండియా)
సి) లిన్‌డాన్(చైనా)
డి) జ్వోనిమిర్ దుర్కిన్‌జాక్(క్రొయేషియా)

7. **ఫోర్బ్స్ పత్రిక-2017కిగాను ప్రకటించిన అత్యధిక రెమ్యూనరేషన్ పొందుతున్న హీరోయిన్ల జాబితాలో తొలిస్థానం పొందింది?**
ఎ) జెన్నిఫర్ లొపెజ్ బి) జెన్నిఫర్ అనిస్టోన్
సి) అలిసియ వికెందర్ డి) ఎమ్మాస్టోన్

8. **ఇండియాటుడే ఇటీవల భారత ప్రధానుల సమర్థతపై 'మూడ్ ఆఫ్ ద నేషన్' పేరిట నిర్వహించిన సర్వేలో 33 శాతం ఓట్లతో అత్యంత సమర్థుడైన ప్రధానిగా నిలిచింది?**
ఎ) అటల్ బిహారి వాజ్‌పేయి
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) ఇందిరాగాంధీ డి) నరేంద్రమోదీ

9. **మదర్సాల ఆన్‌లైన్ నమోదుకు ఇటీవల ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్రం?**
ఎ) గుజరాత్ బి) ఉత్తరప్రదేశ్
సి) బిహార్ డి) కేరళ



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

10. **ఇన్ఫోసిస్ ఎం.డి. విశాల్‌సిక్కా రాజీనామాతో తాత్కాలిక ఎం.డి.గా ఎవరు నియమితులయ్యారు?**
ఎ) ప్రవీణ్‌రావు బి) సంజయ్ బంగా
సి) సబీర్ భాటియా
డి) విజయ్ శేఖర్ శర్మ

11. **తెలంగాణలో తొలి స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను 2017 ఆగస్టు 18న ఎక్కడ ప్రారంభించారు?**
ఎ) జమ్మికుంట(కరీంనగర్) బి) బెజ్జంకి(సిద్ధిపేట)
సి) నవిపేట(నిజామాబాద్)
డి) దోమకొండ(నిజామాబాద్)

12. **2017 ఆగస్టు 19న మహిళ భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టోల్‌ఫ్రీ నంబరు?**
ఎ) 181 బి) 1551 సి) 112 డి) 999

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

13. **ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ అందించే 'వ్యవసాయ నాయకత్వ అవార్డు-2017'కి ఎంపికైనది?**
ఎ) శివరాజ్‌సింగ్ చౌహాన్(మధ్యప్రదేశ్)
బి) నితిష్ కుమార్(బీహార్)
సి) కె.చంద్రశేఖర్‌రావు(తెలంగాణ)
డి) విజయన్(కేరళ)

14. **2017కి గాను ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన అత్యధిక ఆదాయం గల మహిళ క్రీడాకారుల జాబితాలో తొలిస్థానం పొందింది?**
ఎ) సెరెనా విలియమ్స్(టెన్నిస్)
బి) మరియ మజుచిక్(చెస్)
సి) పి.వి.సింధు(బ్యాడ్మింటన్)
డి) స్మృతి మందన(క్రికెట్)

15. **'ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్- 2017'కి ఆతిథ్యమిస్తున్న నగరం?**
ఎ) కౌలాలంపూర్(మలేషియా)
బి) గ్లాస్గో(బ్రిటన్) సి) బ్యాంకాక్(థాయ్‌లాండ్)
డి) హంగ్జే(చైనా)

16. **ఎవరి జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 20ని 'సద్భావన దివస్'గా నిర్వహిస్తారు?**
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) రాజీవ్‌గాంధీ
సి) ఇందిరాగాంధీ డి) పండిట్ రవిశంకర్

17. **భారత నౌకా దళానికి చెందిన ఆరుగురు మహిళ అధికారులు ప్రపంచ యాత్ర లక్ష్యంగా చేపట్టిన 'నావికా సాగర్ పరిక్రమ' ప్రాజెక్టులో ఉపయోగిస్తున్న నౌక?**
ఎ) ఐఎన్ఎస్‌వి తరిణి
బి) ఐఎన్ఎస్‌వి మహాదేవి
సి) ఐఎన్ఎస్‌వి సింధురక్షక్
డి) ఐఎన్ఎస్‌వి తలాష్

18. **రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా విడుదల చేయనున్న రూ.50 నోటుపై ఉన్న చిహ్నం 'సాంస్కృతిక రథాన్ని' ఎక్కడి నుంచి గ్రహించారు?**
ఎ) జైపూర్(రాజస్థాన్) బి) హంపి(కర్ణాటక)
సి) శ్రావణబెళగొళ(కర్ణాటక) డి) పింప్రి(మహారాష్ట్ర)

19. **'నికోలాయ్ కుద్‌షెవ్' ఇటీవల ఏ దేశం తరపున భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు?**
ఎ) రష్యా బి) మంగోలియా
సి) కజకిస్థాన్ డి) ఇజ్రాయెల్

20. **భారత్‌లో పాకిస్థాన్ నూతన హైకమిషనర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?**
ఎ) అబ్దుల్ బాసిత్ బి) మలీహాలోధి
సి) సొహెల్ మహమ్మద్ డి) రియాల్ షరీఫ్

21. **పి.ఆర్.శేషాద్రి ఇటీవల ఏ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?**
ఎ) కెనరా బ్యాంక్ బి) లక్ష్మివిలాస్ బ్యాంక్
సి) బ్యాంక్ ఆఫ్ బరోడా డి) కరూర్ వైశ్యా బ్యాంక్

22. **2017కిగాను 'స్పానిష్ సూపర్ కప్' ఫుట్‌బాల్ టోర్నీ విజేత?**
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్ బి) బార్సిలోనా క్లబ్
సి) ఇంగ్లీష్ ప్రిమీయర్ క్లబ్ డి) రివర్స్ ప్లెటో క్లబ్

23. **2017 ఆగస్టులో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని 'పోలియో రహిత దేశం'గా ప్రకటించింది?**
ఎ) సెనెగల్ బి) కాంగో
సి) సోమాలియా డి) పాకిస్తాన్

24. **'అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీ-2018'కి ఆతిథ్యం ఇస్తున్న దేశం?**
ఎ) ఆస్ట్రేలియా బి) న్యూజిలాండ్
సి) ఇండియా డి) శ్రీలంక

25. **భారత వ్యవసాయ శాఖ 2016-17కి గాను విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి(మిలియన్ టన్నుల్లో)**
ఎ) 110.15 బి) 384.76 సి) 314.16 డి) 275.68

26. **భారత్ ఏ దేశంతో కుదుర్చుకొన్న మేథోహక్కుల పరస్పర అవగాహన ఒప్పందాన్ని కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదించింది?**
ఎ) ఆస్ట్రియా బి) స్వీడన్ సి) ఫ్రాన్స్ డి) అమెరికా

27. **హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ నూతన చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్?**
ఎ) సంతోష్‌శర్మ బి) మన్నెల్లి లక్ష్మీకాంతం
సి) సంజయ్‌గుప్తా డి) హర్షకుమార్ భన్వాల్

28. **ఇటీవల విడుదలైన 'ఇండియా ఎట్ 70; స్నాఫ్ షాట్ సిన్స్ ఇండిపెండెన్స్' పుస్తక రచయిత?**
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) రోషెన్ దలాల్
సి) అమృతా వర్గీస్ డి) అరుంధతిరాయ్

29. **మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 'నమో యువ రోజ్‌గార్ కేంద్ర' ప్రధాన ఉద్దేశం?**
ఎ) యువ పారిశ్రామికవేత్తలకు రుణసౌకర్యం
బి) ఆర్గానిక్ కూరగాయలను తక్కువ ధరకు ప్రజలకు చేరువ చేయడం
సి) యువజన సంఘాల ఏర్పాటు ద్వారా ఐక్యత పెంపొందించడం
డి) రాష్ట్ర నిర్మాణంలో యువత నైపుణ్యాల వినియోగం

30. **2017 ఆగస్టు 18న దోమలను నిరోధించే ప్రత్యేక రైలును ప్రవేశపెట్టిన నగరం?**
ఎ) ఢిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) కోయంబత్తూర్

31. **కేంద్రమంత్రి స్మృతి ఇరాని ప్రారంభించిన చేనేత ఉత్పత్తి, ఎగుమతి సంస్థ 'ఒరియంట్ క్రాఫ్ట్ లిమిటెడ్' ఏ రాష్ట్రానికి చెందింది?**
ఎ) చత్తీస్‌గఢ్ బి) జార్ఖండ్ సి) మధ్యప్రదేశ్ డి) కేరళ

32. **'ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సెల్' 2017 ఆగస్టులో ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో తొలిస్థానం పొందిన బ్యాట్స్‌మన్?**
ఎ) కేన్ విలియమ్సన్ బి) షకిబుల్ హసన్
సి) విరాట్ కోహ్లి డి) ఎవరూ కాదు

33. **శ్రీలంక నేవీ చీఫ్‌గా నియమితులైన తమిళ సంతతి వ్యక్తి?**
ఎ) కదిరగమర్. ఆర్ బి) డబ్ల్యూ.హెచ్.పెరెర
సి) పెరియార్ మురుగన్ డి) ట్రావిస్ సిన్నిహ

34. **ఎదగకుండా జన్మించిన శిశువుల పరిరక్షణ కోసం కృత్రిమ గర్భసంచిని రూపొందించింది?**
ఎ) యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా
బి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా
సి) టోక్యో యూనివర్సిటీ, జపాన్ డి) ఎ, సి

35. **స్కూల్ టీచర్ల కోసం 'మేఘశాల' అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం?**
ఎ) రాజస్థాన్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) హర్యాన

క్రీడా పురస్కారాలు

36. **2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న, అర్జున' అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?**
ఎ) ఎస్.కె.శర్మ బి) సి.కె.ధక్కర్
సి) మేరికోం డి) కరణం మల్లీశ్వరి

37. **2017కిగాను 'ధ్యాన్‌చంద్, ద్రోణాచార్య' అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?**
ఎ) మేరికోం బి) కరణం మల్లీశ్వరి
సి) అభినవ్ బింద్రా డి) పుల్లెల గోపిచంద్

38. **2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న'కి ఎంపికైన పారా అథ్లెట్ దేవేంద్ర ఝఝూరియ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?**
ఎ) హైజంప్ బి) టెన్నిస్
సి) జావెలిన్ త్రో డి) షాట్‌పుట్

39. **దేవేంద్రతోపాటు 2017కిగాను 'ఖేల్‌రత్న' పొందిన మరో క్రీడాకారుడు?**
ఎ) ఎస్.ఎస్.పి.చౌరాసియా - గోల్ఫ్
బి) సర్దార్‌సింగ్ - హాకీ
సి) జ్యోతిసురేఖ - షూటింగ్
డి) విరాట్ కోహ్లి - క్రికెట్

40. **2017కిగాను 'ధ్యాన్‌చంద్' అవార్డుకి ఎంపికైన ముగ్గురిలో లేనిది?**
ఎ) సత్తిగీత - అథ్లెటిక్స్
బి) భూపేందర్‌సింగ్ - అథ్లెటిక్స్
సి) సయ్యద్ షాహిద్ హకీం - ఫుట్‌బాల్
డి) సుమరయి టెటె - హాకీ

41. **2017కిగాను 'ద్రోణాచార్య' అవార్డుకి ఎంపికైన ఏడుగురిలో మరణానంతరం పొందిన వ్యక్తి?**
ఎ) హీరానంద్ కటారియా - కబడ్డీ
బి) బ్రిజ్‌భూషణ్ మహంతి - బాక్సింగ్
సి) పి.ఎ.రాఫెల్ - హాకీ
డి) డాక్టర్ ఆర్.గాంధీ - అథ్లెటిక్స్

42. **2017కిగాను 'అర్జున' అవార్డు పొందిన 17 మందిలో సరైన వారిని గుర్తించండి?**
1. ప్రశాంతసింగ్ - బాస్కెట్ బాల్
2. చటేశ్వర్ పుజరా - క్రికెట్
3. ఎస్.వి. సునీల్ - హాకీ
4. మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్
5. వరుణ్ సింగ్ బాటి - పారా అథ్లెట్
6. సాక్షి మాలిక్ - రెజ్లింగ్
ఎ) అన్నీ సరైనవే
బి) 6 మినహా అన్నీ సరైనవే
సి) 1, 2, 4 సరైనవి డి) 2 మాత్రమే సరైనది

సమాధానాలు

1) సి	7) డి	13) సి	19) ఎ	27) ఎ	35) సి
2) ఎ	8) డి	14) ఎ	20) సి	28) బి	36) బి
3) డి	9) బి	15) బి	21) డి	29) బి	37) డి
4) ఎ	10) ఎ	16) బి	22) ఎ	30) ఎ	38) సి
5) సి	11) ఎ	17) ఎ	23) సి	31) బి	39) బి
6) బి	12) ఎ	18) బి	24) బి	32) సి	40) ఎ
			25) డి	33) డి	41) డి
			26) బి	34) డి	42) బి

JOBS ఉద్యోగాలు

బిసిపిఎల్

గెయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, న్యూమలీఘర్ రిఫైనరీ లిమిటెడ్, అసోం ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న బ్రహ్మపుత్ర క్రాకర్ & పాలిమర్ లిమిటెడ్ (బిసిపిఎల్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 14

పోస్టులు - ఖాళీలు: సీనియర్ మేనేజర్(హెచ్‌ఆర్)2, మేనేజర్(కెమికల్ 2, ఎఫ్& ఎ 1), డిప్యూటీ మేనేజర్(కెమికల్ 2, హెచ్‌ఆర్ 1), సీనియర్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్ 1, ఇన్‌స్ట్రుమెంటేషన్ 1, మెకానికల్ 1), సీనియర్ ఆఫీసర్(లా 1, మార్కెటింగ్ 2)

అర్హత: పోస్టును అనుసరించి 50 శాతం మార్కులతో డిగ్రీ/ ఎంబిఏ/(పీజీ/ పీజీ డిప్లొమా)(పర్సనల్ మేనేజ్‌మెంట్/ పర్సనల్ మేనేజ్‌మెంట్& ఇండస్ట్రియల్ రిలేషన్స్)/ ఎల్‌ఎల్‌బి/ ఎల్‌ఎల్‌ఎం / బిటెక్(కెమికల్/ పెట్రో కెమికల్/ కెమికల్ టెక్నాలజీ/ పెట్రో కెమికల్ టెక్నాలజీ/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ మెకానికల్/ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ & ఇండస్ట్రియల్/మాన్యుఫ్యాక్చరింగ్/ మెకానికల్ & ఆటోమొబైల్)/ సీఏ/ ఐసిడబ్ల్యుఏఐ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: పోస్టును అనుసరించి 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.200

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 21

వెబ్‌సైట్: www.bcplonline.co.in

ఎన్‌బిసిసి

ఎన్‌బిసిసి ఇండియా లిమిటెడ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 94

పోస్టులు - ఖాళీలు: జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 1, అడిషనల్ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 6, ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్) 5, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్ 10, ఎలక్ట్రికల్ 5), డిప్యూటీ మేనేజర్(లా) 2, అసిస్టెంట్ మేనేజర్(లా 2), సీనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్(సివిల్ 10, ఎలక్ట్రికల్ 3), అసిస్టెంట్ మేనేజర్(హెచ్‌ఆర్ఎం 2, రాజ భాష 2), జూనియర్ ఇంజనీర్(సివిల్ 40, ఎలక్ట్రికల్ 4)

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 26

వెబ్‌సైట్: www.nbccindia.com

సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?

ఆధునిక భారతదేశ చరిత్ర

1. 'నాకు రక్తమివ్వండి. మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని ప్రకటించిన జాతీయోద్యమ నేత?
ఎ) భగత్‌సింగ్ బి) చంద్రశేఖర్ అజాద్
సి) సుభాష్ చంద్రబోస్ డి) ఖుదీరాంబోస్

2. 1897 జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించిన ప్రాంతం?
ఎ) కలకత్తా బి) కాన్పూర్ సి) ఢాకా డి) కటక్

3. సుభాష్ చంద్రబోస్ జన్మించిన భవనం నేడు చారిత్రక ప్రాధాన్యత పొందింది. దాని పేరు?
ఎ) ప్రగతి భవన్ బి) జానకీనాథ్ భవన్
సి) జననీ భవన్ డి) జాగృతి భవన్

4. ఐసిఎస్ ఉద్యోగాన్ని వదులుకొని సుభాష్ చంద్రబోస్ జాతీయోద్యమంలోకి ప్రవేశించిన సంవత్సరం?
ఎ) 1919 బి) 1920 సి) 1921 డి) 1922

5. సుభాష్ చంద్రబోస్ వ్యక్తిత్వంపై ప్రభావం చూసిన జాతీయోద్యమ నేత?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) చిత్తరంజన్ దాస్
సి) బిపిన్ చంద్రపాల్ డి) గాంధీజీ

6. గాంధీజీని జాతిపితగా అభివర్ణించిన జాతీయ నాయకుడు?
ఎ) గోపాలకృష్ణ గోఖలే బి) రవీంద్రనాథ్ ఠాగూర్
సి) సిఆర్.దాస్ డి) సుభాష్ చంద్రబోస్

7. సుభాష్ చంద్రబోస్ ఏ ఉద్యమం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు?
ఎ) చంపారన్ సత్యాగ్రహం
బి) ఖిలాఫత్ ఉద్యమం
సి) సహాయనిరాకరణ ఉద్యమం
డి) ఉప్పు సత్యాగ్రహం

8. గాంధీజీ ఏ ఉద్యమంలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రను సుభాష్ చంద్రబోస్ నెపోలియన్స్ ఎల్బాదీవి నుంచి చేపట్టిన యాత్రతో పోల్చారు?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) ఉప్పు సత్యాగ్రహం సి) వ్యక్తి సత్యాగ్రహం
డి) క్విట్ ఇండియా ఉద్యమం

9. సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?
ఎ) గాంధీజీ బి) నెహ్రూ
సి) సి.ఆర్.దాస్ డి) బిపిన్ చంద్రపాల్

10. ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడిగా బోస్ 1938లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?
ఎ) కలకత్తా బి) లక్నో
సి) బొంబాయి డి) హరిపురి

11. ప్రణాళిక సంఘాన్ని స్థాపించి, భారతదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించింది?
ఎ) గాంధీజీ
బి) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
సి) సుభాష్ చంద్రబోస్
డి) నెహ్రూ



ఎస్. రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

12. గాంధీజీ బలపర్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్యను బోస్ ఏ కాంగ్రెస్ సమావేశంలో ఓడించారు?
ఎ) త్రిపురి బి) హరిపురి
సి) కలకత్తా డి) లక్నో

13. సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డ్ బ్లాక్' రాజకీయ పార్టీని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1937 బి) 1938 సి) 1939 డి) 1940



